# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 92 బుధవారం 24 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# భారత్ అభివృద్ధి చెందిన దేశం


**ప్రజా తపన ,సిడ్నీ :**




భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా చూడాలని ప్రజలుకోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. మూడు రోజుల పర్యటనకు ఆస్ట్రేలియా వచ్చిన ఆయన సిడ్నీలో భారతీయులను ఉద్దేశించి స్ఫూర్తి దాయకంగా ప్రసంగించారు. వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ మనదన్నారు. పాల ఉత్పత్తిలోనే భారత్ ప్రపంచంలో అగ్రగామిగా ఉందని మోదీ గుర్తు చేశారు. నైపుణ్యానికి భారత్‌లో కొదువలేదన్నారు. ఇంటర్నెట్ వినియోగంలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. మొబైల్ తయారీలోనూ భారత్ ది రెండో స్థానం అన్నారు. అనేక వ్యవసాయ ఉత్పత్తుల్లోనూ భారత్ రెండో స్థానంలో ఉందని గుర్తు చేశారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థను ప్రపంచం అంతా ప్రశంసిస్తోద్నారు. భారత్ లోని ఫిన్ టెక్ విప్లవాన్ని ప్రపంచం మొత్తం చూస్తోందని మోదీ గుర్తు చేశారు. గడచిన 9ఏళ్లలో మిలియన్ల కొద్ది బ్యాంకు ఖాతాలను తెరిచామన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేశామని ప్రవాస భారతీయులకు గుర్తు చేశారు.భారత్‌లో ఫిన్

02

## ఉగ్రవాద హిట్ లిస్ట్ లో ముంబై నగరం



02



## గడువు పొడిగింపును పరిశీలిస్తాం

### ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**

రూ.2,000 నోట్ల మార్పిడి ప్రక్రియ ఈనెల 23 నుంచి ప్రారంభమవుతోందని, దేశంలోని అన్ని బ్యాంకుల కౌంటర్లలోను రూ. 2,000 నోట్లను ఇతర డినామినేషన్‌ల నోట్‌లుగా మార్చుకోవచ్చని, ఒక్కో విడతలో రూ.20 వేల విలువైన నోట్లను ఎక్స్చేంజ్ చేసుకోవచ్చని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. నోట్ల మార్పిడికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని బ్యాంకులకు ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసినట్టు చెప్పారు. రూ.50,000 కంటే ఎక్కువ మొత్తంలో డిపాజిట్లకు పాన్ సమర్పించాలనే నిబంధన ఇప్పటికే ఉందని ఆయన గుర్తు చేశారు.

**గడువు పొడిగింపును పరిశీలిస్తాం...**

నోట్ల మార్పిడికి తగినంత గడువు ఉన్నందున బ్యాంకుల

02

## జూన్ 30వరకు ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాల్లో మార్పులు

**ప్రజా తపన ,తిరుమల:**

రుమలలో భక్తుల రద్దీ పెరగడంతో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్య భక్తుల సౌలభ్యం కోసం జూన్ 30 వరకు ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాల్లో మార్పులు చేసినట్లు ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. వేసవి సెలవుల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. సర్వదర్శనానికి సుమారు 30 నుంచి 40 గంటల సమయం పడుతోంది. దీంతో సామాన్య భక్తుల సౌలభ్యం కోసం ఆర్జితసేవలు, వీఐపీ దర్శనాల్లో స్వల్ప మార్పులు చేసినట్లు టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి తెలిపారు. కోవిడ్ ముప్పు పూర్తిగా తొలగిపోవడం, వేసవి సెలవుల కారణంగా తిరుమలలో భక్తుల రద్దీ రోజురోజుకూ అనూహ్యంగా పెరుగు తోంది. సర్వదర్శనం భక్తులకు దాదాపు 30 నుంచి 40 గంటల సమయం పడుతోంది. శుక్ర, శని, ఆదివారాల్లో భక్తులు వేచి ఉండే సమయం ఇంకా ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో సామాన్యభక్తుల సౌలభ్యం కోసం జూన్ 30వ తేదీ వరకు స్వామివారి సేవలు, వీఐపీ దర్శనాల్లో స్వల్ప మార్పులు చేస్తున్నట్టు టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్ర, శని, ఆదివారాల్లో సుప్రభాత సేవకు విచక్షణ కోటాను రద్దు చేసినట్లు వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

02





## సుప్రీంకోర్టులో అవినాష్ రెడ్డికి చుక్కెదురు

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**

వైఎస్ వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి సుప్రీంకోర్టులో సానుకూల ఫలితం రాలేదు ముందస్తు బెయిలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్ విషయం లో

02

## ఏపీకి రూ.10,461 కోట్ల నిధులు..

**'ప్రత్యేక సాధారణ ఆర్థిక సాయం'గా పేర్కొంటూ విడుదల చేసిన కేంద్రం**

**రాష్ట్ర విభజన హామీల సాధనపై సీఎం జగన్ ప్రయత్నాలు సక్సెస్**

**సజ్జల రామకృష్ణా రెడ్డి**

**ప్రజా తపన ,తాడేపల్లి :**



ఏపీ విభజన హామీలను సాధించడంలో సీఎం జగన్ ప్రభుత్వం సూపర్ సక్సెస్ అయ్యింది. రాష్ట్ర విభజన చట్టంలో కేంద్రం హామీ ఇచ్చిన రెవెన్యూ లోటు భర్తీ నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. విభజన నాటి నుంచి పెండింగ్ లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పరిష్కరించు కుంటోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. తాజాగా విభజన చట్టంలోని రెవెన్యూ లోటు భర్తీ కింద పేర్కొన్న రూ.10,461 కోట్ల

02

## ఎర్రచందనం స్మగ్లింగ్ పై సిబిఐ విచారణ

**ఎర్రచందనంపై తొలిసారిగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం**

**ప్రజా తపన ,బద్వేలు**

రాష్ట్రంలోని తిరుమల శేషాచలం అడవులతో పాటు బద్వేలు మైదుకూరు నియోజకవర్గాల పరిధిలోని లంక మల్ల అభయారణ్యంలో తోపాటు అనేక ప్రాంతాల్లో అక్రమంగా ఎర్రచందనం స్మగ్లింగ్, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై సీబీఐ విచారణ చేపట్టాలని 22-2-23న న్యూఢిల్లీలో కేంద్ర అటవీ,పర్యావరణ శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర

02



# భారత్ అభివృద్ధి చెందిన దేశం

(మొదటిపేజీ తరువాయి)

టెక్ విప్లవం వల్ల డైరక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్ ఫర్ సాధ్యమయిందన్నారు. 2014లో తాను సడ్నీ వచ్చినప్పుడు ఓ భారత ప్రధాని కోసం మీరు 28 ఏళ్లు వేచి ఉండాల్సిన అవసరం లేదని వాగ్దానం చేశానన్నారు. దానికి తగ్గట్లాగనే ఇక్కడ తాను మరోసారి సిడ్నీలో ఉన్నాను అని అని ప్రధాన మంత్రిగుర్తు చేసుకున్నారు. సమీర్ పాండేను పర్రమట్ట లార్డ్ మేయర్ గా ఎన్నుకున్న విషయాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. హారిస్ పార్క్ పేరును లిటిల్ ఇండియాగా మార్చినందుకు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఒకప్పుడు భారత్-ఆస్ట్రేలియా సంబంధాలను కామన్వెల్త్, క్రికెట్, కర్రీ అనే 3సీ ద్వారా నిర్వచించామని మోదీ గుర్తు చేశారు. ఆ తర్వాత కొందరు దీనిని 3డీ- డెమోక్రసీ, డయాస్పోరా లేదా దోస్తీ అని నిర్వచించారని చెప్పారు. ఎనర్జీ, ఎకానమీ, ఎడ్యుకేషన్ అనే 3ఈ తో సంబంధం ఉందని కొందరు అంటున్నారు. కేవలం దౌత్య సంబంధాల కారణంగానే భారత్, ఆస్ట్రేలియాల మధ్య పరస్పర విశ్వాసం, పరస్పర గౌరవం అభివృద్ధి చెందలేదని .. అసలు కారణం, నిజమైన శక్తి - ఆస్ట్రేలియాలో నివసిస్తున్న భారతీయులందరూ” అని మోదీ వ్యాఖ్యానించినప్పుడు ఆడిటోరియం చప్పట్లదో దద్దరిల్లిపోయింది. మన జీవన శైలి భిన్నంగా ఉండవచ్చునని, కానీ ఇప్పుడు యోగా కూడా మనల్ని కలుపుతోందని ప్రధాని అన్నారు. క్రికెట్ కారణంగా చాలా కాలంగా కనెక్ట్ అయ్యాం. కానీ ఇప్పుడు టెన్నిస్, సినిమాలు కూడా మనల్ని కనెక్ట్ చేస్తున్నాయి. మేము వివిధ పద్ధతుల్లో ఆహారాన్ని తయారు చేయవచ్చు, కానీ మాస్టర్ చెఫ్ ఇప్పుడు మమ్మల్ని కలుపుతోందని టీవీ కార్యక్రమం గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఒకటే భూమి.. ఒకటే ఆరోగ్యం నినాదంతో ప్రపంచం మొత్తానికి కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానిదే అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. మే 22వ తేదీ మంగళవారం ఆస్ట్రేలియా దేశంలోని భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు మోడీ. ప్రపంచంలో ఎక్కడ ఆపద ఉన్నా. .భారతదేశం స్పందిస్తుందన్నారాయన. కరోనా సమయంలో ప్రపంచంలోనే అతి పెద్ద వ్యాక్సిన్ తయారీ ఇండియాలోనే జరిగిందని స్పష్టం చేశారు ప్రధాని మోడీ. పర్యావరణ పరిరక్షణకు భారత్ కట్టుబడి ఉందని.. అందులో భాగంగానే సౌర విద్యుత్ తయారీ, వినియోగాన్ని ప్రోత్సహిస్తూ.. పర్యావరణాన్ని రక్షిస్తుందని వెల్లడించారాయన. భారత్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా మార్చటం.. తన లక్ష్యం, కలగా ప్రవాస భారతీయులకు వివరించారు.

# గడువు పొడిగింపును పరిశీలిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

వద్ద ప్రలు హడావిడి పడవలసిన అవసరం లేదని శక్తికాంత దాస్ తెలిపారు. సెప్టెంబర్ 30 వరకూ నాలుగు నెలల సమయం ఉందని గుర్తు చేశారు. దీన్ని సీరియస్‌గా తీసుకుని రూ.2 వేల నోట్లన్నీ వాపస్ చేస్తారనే ఉద్దేశంతోనే ఇంత సమయం ఇచ్చామన్నారు. పరిస్థితులను పరిగణలోకి తీసుకుని సెప్టెంబర్ గడువును పొడిగించే విషయాన్ని పరిశీలిస్తామని ఆయన తాజా ఇంటర్వ్యూలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**బ్యాంకులకు అదేశాలిచ్చాం...**

బ్యాంకులకు జమ అయ్యే రూ.2,000 నోట్ల స్థానంలో ఇతర నోట్లను ఇచ్చేందుకు తగినంత నగదు అందుబాటులో ఉంచామని, వేసవిని దృష్టిలో ఉంచుకుని నోట్ల మార్పిడి కోసం వచ్చే వారికి నీడ, నీళ్లు అందుబాటులో ఉండేలా చూడాలని బ్యాంకులకు ఆదేశాలిచ్చామని, కౌంటర్లన్నింటిలోనూ నోట్లను మార్చుకునే వెసులుబాటు కల్పించాలని సూచించామని శక్తికాంత దాస్ చెప్పారు. నోట్ల ఉపసంహరణ వల్ల ఆర్థిక వ్యవస్థపై ప్రబావం చాలా తక్కువగానే ఉంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

**డిపాజిట్ల విషయంలో...**

డిపాజిట్ల విషయంలో ఇప్పుడు అనుసరిస్తున్న నిబంధనలనే రూ.2,000 నోట్ల డిపాజిట్లకూ వర్తిస్తాయని చెప్పారు. రూ.50,000 కంటే ఎక్కువ మొత్తంలో డిపాజిట్లకు పాన్ సమర్పించాలనే నిబంధన ఇప్పటికే ఉందని ఆయన గుర్తు చేశారు. పెద్ద మొత్తంలో అయ్యే డిపాజిట్ల తనిఖీ అంశం ఆదాయ పన్ను శాఖ చూసుకుంటుందన్నారు.

నగుదు నిర్వహణలో భాగంగానే..

నగగు నిర్వహణలో భాగంగానే రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నామని చెప్పారు. అప్పట్లో (2016) పెద్ద నోట్ల రద్దు తర్వాత వ్యవస్థలోకి వేగంగా నగదును చొప్పించడంలో భాగాంగానే రూ.2,000 నోటును తీసుకువచ్చామని వివరించారు. సెప్టెంబర్ 30 నాటికి చాలా వరకూ నోట్లు ఖజానాకు చేరుతాయని అశిస్తున్నట్టు తెలిపారు.

# జూన్ 30వరకు ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాల్లో మార్పులు

(మొదటిపేజీ తరువాయి)

దీంతో 20 నిమిషాల సమయం ఆదా అవుతుందన్నారు. గురువారం తిరుప్పావడ సేవ ఏకాంతంగా నిర్వహిస్తామన్నారు. తద్వారా 30 నిమిషాల సమయం ఆదా అవుతుందని తెలిపారు. శుక్ర, శని, ఆదివారాల్లో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని స్పష్టం చేశారు. కేవలం స్వయంగా వచ్చే వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని తెలిపారు. దీని వల్ల ప్రతిరోజు మూడు గంటల సమయం ఆదా అవుతుందన్నారు. క్యూలైన్లలో గంటల తరబడి కిలోమీటర్ల మేర వేచి ఉండే వేలాది మంది సామాన్య భక్తులకు ఈ నిర్ణయాల వల్ల త్వరితగతిన స్వామివారి దర్శనం అవుతుందన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని భక్తులు, వీఐపీలు సహకరించాలని టీటీడీ ఛైర్మన్ వైవీ. సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. టీటీడీ శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్ చెప్పింది. జులై, ఆగస్టు నెలల కోటా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను ఈనెల 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. బుధవారం ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్ టికెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. భక్తులు టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లో దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది. ప్రతి నెలా 18 నుంచి 20వ తేదీ వరకు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవల లక్కీ డిప్ కోసం భక్తులు నమోదు చేసుకోవచ్చు. 20 నుంచి 22వ తేదీ వరకు లక్కీ డిప్ లో టికెట్లు పొందిన వాళ్లు సొమ్ము చెల్లించి టికెట్లు ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. తిరుమల శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, గదుల కోటా వంటి టికెట్లు కోసం భక్తులు ఎదురు చూడాల్సిన పనిలేకుండా, ఇకపై ప్రతి నెలా నిర్ణీత తేదీల్లోనే తర్వాతి నెలలకు సంబంధించిన టికెట్లను ఆన్‌లైన్ లో విడుదల చేయనున్నట్లు టీటీటీ తెలిపింది.

# సుప్రీంకోర్టులో అవినాష్ రెడ్డికి చుక్కెదురు

(మొదటిపేజీ తరువాయి)

జోక్యంచేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు వేకెషన్ బెంచ్ ముందుకే వెళ్లాలని సూచించింది. హైకోర్టు వేకెషన్ బెంచ్ విచాణ జరిపే వరకూ అరెస్ట్ నుంచి రక్షణ ఇవ్వాలని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు కోరారు. అయితే అలాంటి ఆదేశాలు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు వెకేషన్ బెంచ్ ముందు ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్న సుప్రీంకోర్టు.. 25న హైకోర్టు వెకేషన్ బెంచ్ అవినాశ్ ముందస్తు బెయిల్‌పై విచారణ జరపాలని సూచించింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై కోర్టుకు వేసవి సెలవులు ఉన్నందున విచారణను జూన్ 5కు వాయిదా వేస్తున్నట్టు ఏప్రిల్ 28న తెలంగాణ హైకోర్టు తెలిపింది. దీనిపై స్పందించిన అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు... అప్పటి వరకు అంటే సీబీఐ అరెస్ట్ చేసే అవకాశం ఉందని... వేసవి సెలవుల కోర్టులో విచారణ జరపాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన న్యాయమూర్తి... హైకోర్టు సీజేను కలవాలని సూచించారు. తర్వాతా ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ జూన్ 5కి వాయిదా పడింది. నిర్ణయం మళ్లీ అప్పుడే వచ్చే అవకాశం ఉంది. అయితే అంతకు ముందు ముందస్తు బెయిల్ పై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు హైకోర్టుకు సూచించింది. అయినా నిర్ణయం ప్రకటించకపోవడంపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ పిటిషన్ పై నిర్ణయం కోసం హైకోర్టును ఆశ్రయించే హక్కు పిటిషనర్‌కు ఉందని.. సుప్రీంకోర్టు తెలిపింది. అందుకే వెకేషన్ బెంచ్ ముందు విచారణ జరపాలని సూచించింది. గురువారం ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ జరిపే వరకూ అరెస్ట్ చేయవద్దని ఆదేశాలివ్వాలన్న అవినాష్ రెడ్డి లాయర్ల విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసి పుచ్చడంతో అరెస్టుకు ఎలాంటి ఆటంకాలు లేనట్లే. నిజానికి అవినాష్ రెడ్డి అరెస్ట్ చేయడానికి సీబీఐకి గతంలోనూ ఆటంకాలు లేవు. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణలో భాగంగా హైకోర్టుకు దాఖలు చేసిన అఫిడవిట్‌లో అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేసి ప్రశ్నించాల్సి ఉందని సీబీఐ స్పష్టం చేసింది. అయితే అరెస్టు నుంచి రక్షణ లభించకపోయినా ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. విచారణకు పిలిస్తే.. అరెస్ట్ చేస్తారేమోన్న ఉద్దేశంతో అవినాష్ రెడ్డి సీబీఐ విచారణకు వివిధ కారణాలు చూపి డుమ్మా కొడుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అరెస్ట్ విషయంలో సుప్రీంకోర్టు రక్షణ ఇవ్వకపోయినా సీబీఐ అధికారులు అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడం కష్టమేనన్న అభిప్రాయం వినిపిస్తోంది. కర్నూలులో ఉన్న సీబీఐ అధికారులు తిరిగి హైదరాబాద్ వెళ్లిపోయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే పలుమార్లు నోటీసులు ఇచ్చిన సీబీఐ.. మళ్లీ ఆయనకు నోటీసులు జారీ చేస్ అవకాశం లేదని.. గురువారం హైకోర్టులో జరిగిన విచారణ తర్వాత సీబీఐ తదుపరి నిర్ణయం తీసుకుంటుందన్న వాదన వినిపిస్తోంది

# ఏపీకి రూ.10,461 కోట్ల నిధులు..

(మొదటిపేజీ తరువాయి)

నిధులను కేంద్రం విడుదల చేసింది. ఈ ఆర్థిక సాయాన్ని 2014-15 రెవెన్యూలోటు కింద ఉన్నా ప్రస్తుతం ‘ప్రత్యేక సాధారణ ఆర్థిక సాయం’గా పేర్కొంది. ఓ వైపు సంక్షేమం మరో వైపు పారిశ్రామిక సంస్థ ఆన్ గ్రౌండింగ్ దూసుకుపోతున్న ఏపీ సర్కారుకు ప్రస్తుత రెవెన్యూ లోటు భర్తీ నిధుల విడుదల భారీ ఊరట అందించనుంది. తాజాగా విడుదల చేసిన రూ.10,460.87 కోట్లు నిధులను 2014-15 ఆర్థిక ఏడాది రెవెన్యూ లోటు కింద చూపిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మహేంద్ర చండేలియా ఆదేశాలిచ్చారు. సీఎం గత నెల ఢిల్లీ పర్యటనలో భాగంగా జరిగిన చర్చలు కొలిక్కి వచ్చి నిధుల విడుదలకు ఈ నెల 19 వ తేదీన ఆదేశాలు వెలవడగా తాజాగా నిధుల విడుదల ప్రక్రియ ప్రారంభించాలని ఆర్థిక శాఖకు కేంద్రం ఆదేశించింది. గత టీడీపీ ప్రభుత్వంలో ఈ నిధులను తేవడంలో చంద్రబాబు విఫలం కాగా నేడు సీఎం జగన్ వరుస ఢిల్లీ పర్యటనల్లో ప్రధానితో చర్చలు జరిపి రూ. 10 వేల కోట్లకు పైగా రెవెన్యూ డెఫిసిట్ గ్యాప్ ఫండింగ్ ను సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీకి కేంద్రం నుంచి ఏకమొత్తంలో విడుదలైన భారీ నిధులు ఇవే కావడం గమనార్హం.

**రెవెన్యూ లోటు భర్తీ.. రాష్ట్రం హక్కు..**

**కేంద్రం బాధ్యత.. సజ్జల**

విభజన హామీల అమలులో భాగంగా రెవెన్యూ లోటు భర్తీ రాష్ట్ర ప్రభుత్వ హక్కుగా ఉందని, కేంద్రం కూడా అంతే బాధ్యతగా నిధులు విడుదల చేసింద విభజన చట్టంలోని రెవెన్యూ లోటు భర్తీ కింద పేర్కొన్న రూ.10,461 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ బాధ్యతగా ఉన్న రెవెన్యూ లోటు భర్తీ నిధుల విడుదలపై తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద సజ్జల రామకృష్ణా రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుంచి ఏపీకి రావాల్సిన నిధులను తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యతగా పనిచేస్తోందన్నరు. రెవెన్యూ లోటు కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులను హక్కుగా రాబట్టుకుంటున్నట్లు.. కేంద్ర ప్రభుత్వం కూడా అంతే బాధ్యతగా ఈ నిధులను విడుదల చేసిందని గుర్తు చేశారు. సీఎం జగన్ నిధుల కోసం ఢిల్లీ వెళ్లినప్పుడు మొదలైన తప్పుడు ప్రచారం కేంద్రం నిధులు విడుదల చేసినా ఆగట్లేదని విమర్శించారు. రాష్ట్రానికి నిధులు రావడాన్ని కూడా ఎల్లో మీడియా ఓర్చుకోలేక పోతోందని, కడుపు మంటతో విష ప్రచారం చేస్తోందన్నారు. ఎల్లో మీడియా కడుపు మంటకు మందు లేదనేది ఈ అంశంతో స్పష్టమైందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిధులు తేలేకపోవడం చంద్రబాబు అసమర్థతకు నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నా కూడా చంద్రబాబు నిధులు తెచ్చుకోకుండా స్వంత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టుపెట్టారని విమర్శించారు. రాష్ట్రానికి మంచి జరిగితే ఓర్చుకోలేని ఎల్లో మీడియా నాన్ రెసిడెంట్ ఆంధ్రాలుగా ఉంటూ రాష్ట్రంపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో సీఎం జగన్ తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చారని సజ్జల వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ఇప్పటి వరకు 98.5 శాతం హామీలను నెరవేర్చారన్నారు. కోట్లాది ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని సీఎం జగన్ సంపూర్ణంగా నిలబెట్టుకున్నారని తెలిపారు. 2019 మే 30వ తేదీన సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి వైఎస్సార్ సీపీ పూర్తిగా ప్రజల్లోనే ఉందన్నారు. ఈ విధానం దేశానికి ఓ దిక్సూచిలాగా నిలిచిందని, నాలుగేళ్లలో పాలనా వికేంద్రీకరణ మొదలు సంక్షేమ, సుపరిపాలన ఫలాలను లంచాలు, వివక్ష లేకుండా సీఎం జగన్ ప్రజలకు అందించారని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు, రియల్ డెవలప్మెంట్ రావడానికి నాలుగు గ్రీన్ ఫీల్డ్ పోర్టులు కీలకంగా నిలుస్తాయన్నారు. మచలీపట్నం పోర్టు నిర్మాణ పనులను సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభించారని వివరించారు. రెండేళ్లలో మచలీపట్నం పోర్టు అందుబాటులోకి వచ్చి కోస్తా ప్రాంత గతిని మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామిక విధానం.. పాలనా వికేంద్రీకరణతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏపీని దేశంలో ఆదర్శప్రాయమైన రాష్ట్రంగా నిలిపిందన్నారు. ఈ అద్భుత పాలనే 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి 2019 ఎన్నికల కంటే మించిన విజయాన్ని అందించనుందన్నారు.

# ఎర్రచందనం స్మగ్లింగ్ పై సిబిఐ విచారణ

(మొదటిపేజీ తరువాయి)

యాదవ్ కు ఒకరు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా తీవ్రంగా స్పందించి ఎర్రచందనం స్మగ్లింగ్ నివారణ చర్యలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరాలు అందజేయాలని అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ శివానంద్ ఎస్ తలావార్ ఆదేశించారు. ఎర్రచందనం శేషాచలం అడవులతో పాటు కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో విస్తరించి ఉంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వ్యవహారాలను నిర్వహించడానికి తిరుమల- తిరుపతి దేవస్థానం స్థాపించబడినది. టీటీడీ ముఖ్యమైన ఆస్తుల్లో శేషాచలం అడవులు ఒకటి. అంతర్జాతీయంగా ఎర్రచందనంకు విలువ అధికంగా ఉండడంతో ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం అడవుల్లో ఎర్రచందనం నరకి, స్మగ్లింగ్ కార్యకలాపాల ద్వారా పర్యావరణ వ్యవస్థకు తీవ్ర నష్టం కలుగుతోంది. ఈ అక్రమ వ్యాపారంవల్ల నేరాలు పెరగడం, ఉగ్రవాదానికి నిధులు వెళ్తున్నట్లు ఉన్న అనుమానాలతో ఇది దేశ భద్రతకు ముప్పు కలిగిస్తుందని, వెంటనే స్మగ్లింగ్ అరికట్టి, స్మగ్లర్లను కఠినంగా శిక్షించేలా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. వెంకటేశ్వర స్వామికి చెందిన వేలకోట్ల ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టడానికి, అక్రమ కార్యకలాపాలను వెలికి తీసి క్లిష్టమైన ఈ సమస్యను పరిష్కరించేందుకు సీబీఐ విచారణకు ఆదేశించాలని మంత్రిని కోరగా మంత్రి భూపేంద్ర యాదవ్ తీవ్రంగా స్పందించడం అభినందనీయం. ఫిర్యాదు మేరకు న్యూఢిల్లీ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ శివానంద ఎస్ తలావార్ మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వారికి వివరాలు కోరుతూ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ ను అరికట్టడంలో ప్రస్తుతం ఉన్న చట్టాలు, నియమాలు, నిబంధనలు పరిశీలించి మీరు తీసుకున్న చర్యలను, ప్రాథమిక వివరాలను కేంద్ర మంత్రిత్వ శాఖకు పంపాలని ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా ఎర్రచందనం స్మగ్లింగ్ పై విచారణ కోరడం హర్షనీయం . రాష్ట్ర ప్రభుత్వ వివరాల మేరకు త్వరలోనే సిబిఐ విచారణకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం జరుగుతుందని, ఎర్ర చందనం స్మగ్లర్లను నిరోధించి, శేషాచలం అడవులను కాపాడేందుకు ఇది తొలి మెట్టు. సి.బి.ఐ విచారణలతో బడా స్మగ్లర్లు, వారికి సహకరిస్తున్న ప్రభుత్వ పెద్దలు, తదితర వివరాలన్నీ బహిర్గతం కావడానికి సమయం దగ్గరలోనే ఉందని చెప్పాలి

# ఉగ్రవాద హిట్ లిస్ట్ లో ముంబై నగరం



**ముంబై :**

ఉగ్రవాద సంస్థ హిట్ లిస్టులో ముంబై నగరం ఎప్పుడూ ఉంటుంది. ఎప్పుడు, ఏ రూపంలో ఉగ్రదాడులు జరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. తాజాగా ముంబై పోలీసు శాఖకు రెండు బెదిరింపులు వచ్చాయి. ముంబై నగరంలో బాంబు బ్లాస్ట్ చేయనున్నట్లు ఓ వ్యక్తి పోలీస్ శాఖకు ట్వీట్టర్ వేదికగా ట్వీట్ చేయగా.. ముంబైను అతి త్వరలోనే బాంబు పెట్టి పేల్చబోతున్నాను’ అని ట్వీట్ వచ్చిందని పోలీసు అధికారి తెలిపారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని గుర్తించే పనిలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మరో కేసులో ముంబై పోలీసులకు ఫోన్ చేసిన ఓ వ్యక్తి 26ల11 తరహాలో ఉగ్రదాడులకు పాల్పడు తామంటూ పూర్తిగా మాట్లాడకుండానే ఫోన్ కట్ చేశాడు. తను రాజస్తాన్ నుంచి మాట్లాడుతున్నానని 26/11 తరహాలో దాడులు చేస్తామని చెప్పినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఫోన్ కాల్‌ను సీరియస్‌గా తీసుకున్న ముంబై పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఫోన్ ఎవరు. ఎక్కడి నుంచి చేశారనేది ఆరా తీస్తున్నారుగతంలో కూడా ఇదే వ్యక్తి బెదిరింపు ఫోన్ కాల్ చేశాడని పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. ఆ దిశగా పోలీసుల బృందం దర్యాప్తు చేస్తుంది. కాగా గత ఏడాది కాలంగా ముంబై పోలీస్ శాఖకు బెదిరింపు ఫోన్స్ కాల్స్, మెసెజ్‌లు ఎక్కువగా ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. క్రమంలో ఇప్పటికే విమానాశ్రయం, మంత్రాలయ, బీఎస్‌ఈ తదితర కీలక కార్యాయాల వద్ద ప్రార్థనా స్థలాల వద్ద భారీగా పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేసింది. బెదిరింపు ఫోన్ కాల్ రావడంతో భద్రత మరింత కట్టుదిట్టం చేశారు.

# కలెక్టర్ సంతకం ఫోర్జరీ...

**కర్నూలు:**

నంద్యాల జిల్లాలో భూబకాసురుల ఆగడాలు పెచ్చుమీరిపోతున్నాయి. తాజాగా జిల్లా కలెక్టర్ సంతకాన్నే ఫోర్జరీ చేసి భూమిని కాజేసేందుకు పన్నాగం పన్నారు. మహానంది మండలం యు.బొల్లవరం గ్రామంలోని సర్వే నంబర్ -486 లో వక్ఫ్ బోర్డుకు సంబంధించి 2.86 ఎకరాల భూమి ఉంది. దాదాపు రూ. 80 లక్షల వరకు విలువ ఉండే ఈ స్థలాన్ని కాజేసేందుకు ప్రయత్నించారు. సదరు భూమిని వక్ఫ్ బోర్డు పరిధి నుండి తొలగించినట్లు పత్రాలు తయారు చేసి వాటిపై జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ ఫోర్జరీ సంతకంతో ఉత్తర్వులు తయారు చేశారు. ఆ భూమిని అందులో పట్టా భూమిగా చూపించారు. అయితే ఫోర్జరీ సంతకాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తన సంతకం ఫోర్జరీ కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు కలెక్టర్. సంబంధిత వ్యక్తులపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మహానంది తహశీల్దారు జనార్ధన్ శెట్టి ఆదివారం ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంలో సూత్రధారులు ఎవరనేది పోలీసులు ఆరా తీస్తున్నారు. 'వక్ఫ్ బోర్డు భూమిని ప్రొహిబిటరీ ప్రాపర్టీస్ నుండి కలెక్టర్ తొలగించినట్లు ఫోర్జరీ ఉత్తర్వులు వచ్చాయి. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. కలెక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేయమని ఆదేశించారు. ఫోర్జరీ ఉత్తర్వుల కాపీతో పోలీసులు ఫిర్యాదు చేశాం. ఈ కేసుపై రెవెన్యూ, పోలీసుల విచారణ సాగుతోంది. దర్యాప్తు అనంతరం నిందితులు ఎవరో తెలుస్తుంది' అని మహానంది తహశీల్దార్ జనార్ధన్ శెట్టి తెలిపారు'వక్ఫ్ బోర్డు భూమిని కన్వర్షన్ చేయమని ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించి సంబంధిత ఉత్తర్వులతో ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఉత్తర్వులు తయారు చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నాం. త్వరలోనే ఫోర్జరీ ఉత్తర్వులు తయారు చేసిన సూత్రధారులను, పాత్రధారులను పట్టుకుంటాం' అని మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.తిరుపతి జిల్లాలోని కొత్త శానంబట్లలో ఉన్నట్లుండి గడ్డివాములకు నిప్పంటుకోవడం, ఇళ్లలో బట్టలు తగలబడిపోవడం, ఒకానొక సమయంలో తాళం వేసిన ఇంట్లలోని బీరువాలకు మంటలు అంటుకోవడం సంచలనంగా మరింది. విరూపాక్ష సినిమా రిలీజ్ కావడం అలాంటి సీన్లే ఇక్కడ కనిపించడంతో అంతా కంగారు పడ్డారు. ఊరికేదో అరిష్టం జరిగిందని భయపడిపోయారు. వరుసగా జరుగుతున్న ఘటనలపై పోలీసులు ఫోకస్ పెట్టారు. అసలు కొత్త శానంబట్లలో ఏం జరుగుతుందోనని స్పెషల్ టీం ఏర్పాటు చేశారు. ప్రత్యేక బృందం చేసిన దర్యాప్తులో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ వివరాలను ఏఎస్పీ వెంకట రావు తెలిపారుఈ ఘటనలకు కొత్త శానంబట్ల గ్రామానికి చెందిన ఓ 19 ఏళ్ల అమ్మాయే కారణమని షాక్ ఇచ్చారు. పిల్లపాలెం కీర్తిగా గుర్తించినట్లు వెల్లడించారు. తల్లి ప్రవర్తన నచ్చకపోవడమే ఇందుకు ప్రధాన కారణం అని చెప్పారు. తల్లి ప్రవర్తనను మార్చేందుకు ఇలాంటి పనులు చేసిందని.. వారి బంధువుల ఇళ్లలో అగ్గి పుల్లలు గీసి పడేస్తూ.. ఘటనలకు పాల్పడినట్లు తెలిపారు. ముందుగా గడ్డివాము కాల్చి వేసిందని.. ఈ అగ్ని ప్రమాదాల్లో ఎలాంటి రసాయనాన్ని వినియోగింలేదని తెలిపారు. ఇందులో ఎలాంటి తాంత్రిక శక్తిని వినియోగించలేదని స్పష్టం చేశారు. మూఢనమ్మకాలను నమ్మకండని ప్రజలకు సూచించారు. తన ఇంట్లోనే యువతి మూడు సార్లు నిప్పు పెట్టిందని చెప్పారు.

# ఏపీ బీఆర్ఎస్ దిక్కే లేదా

**గుంటూరు:**

గుంటూరులో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర కార్యాలయాన్ని ఆదివారం రోజున గ్రాండ్‌గా ప్రారంభించారు. అయితే ఆఫీసు ఓపెన్ చేసి 24 గంటలైనా గడవకముందే రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఫ్లెక్సీ బోర్డులను చింపి, పార్టీ జెండాలను తొలగించారు. దాడిపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం ఉదయం 11.35 గంటలకు గుంటూరులోని మంగళగిరి రోడ్డులోని ఏఎస్ ఫంక్షన్ హాల్ సమీపంలోని ఐదంతస్తుల భవనంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తోట చంద్రశేఖర్ ఆచితూచి మాట్లాడారు. కేవలం కేసీఆర్ గొప్పతనాన్ని ప్రస్తావించి.. ఆయనకు పీఎం అయ్యే యోగ్యత ఉందని చెప్పారే.. తప్ప ఏపీలోని ప్రధాన పార్టీలపై ఎలాంటి కామెంట్స్ చేయలేదు. అయినప్పటికీ దుండగులు పార్టీ ఆఫీసుపై దాడి చేయడం చర్చనీయాంశమైంది. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి లభిస్తున్న స్పందనను జీర్ణించుకోలేక ప్రత్యర్థి పార్టీల సభ్యులు ఇలాంటి దాడికి పాల్పడి ఉంటారని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి.ఆంధ్రాలో వచ్చే ఎన్నికలకు సిద్ధం అయ్యేలా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈవారం నుంచి పార్టీ కార్యక్రమాలు ఇక్కడి నుంచే జరగనున్నాయి. ఏపీ ఎన్నికల్లో ఎలాంటి వ్యూహం అమలు చేయాలి వంటి ప్రణాళికలు ఇక్కడి నుంచే జరగనున్నాయి. జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు బీఆర్ఎస్ కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. ఇప్పటికే మహారాష్ట్రలో దూకుడుగా వెళ్తున్న బీఆర్ఎస్ నెక్ట్స్ మధ్యప్రదేశ్‌లో అడుగుపెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలో దూకుడుగా పార్టీ కార్యాలయం సిద్ధం చేసింది.ఆఫీసును అట్టహాసంగా ప్రారంభించినా దానికి జనం నుంచి కానీ నేతల నుంచి కానీ పెద్దగా స్పందన రాలేదు. ఆఫీసు ఫుల్?..ఓపెనింగ్స్ డల్ అన్నట్టు ఉంది సిట్యువేషన్. అదరగొడుతుందనుకున్న కార్యక్రమానికి ఆశించిన స్థాయిలో రెస్పాన్స్ లేదు. ఏపీలో విస్తరించి తర్వాత అన్ని రాష్ట్రాల్లో విస్తరించాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ వ్యూహాలు సిద్ధం చేశారు. అయితే గుంటూరులో జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవం ఇంత చప్పగా సాగడాన్ని బీఆర్ఎస్ ఎలా డిపెండ్ చేసుకుంటుంది అన్నది చూడాలి. కాగా పార్టీ కార్యలయ ఓపెనింగ్‌కు కేసీఆర్, కేటీఆర్ పక్కనబెడితే.. కనీసం తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా రాకపోవడం చర్చనీయాంశమైంది.

# మరో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఆందోళన

## నిన్న రెడ్డి శాంతి...ఇవాళ కిరణ్

**శ్రీకాకుళం:**

శ్రీకాకుళం జిల్లా అధికార పార్టీలో అసమ్మతి రాగం ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. నిన్నటికి నిన్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి వద్దు.. జగనన్న ముద్దు అంటూ నల్లబ్యాడ్జీలు ధరించి ఆమెకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున అధికార పార్టీలో ఓ వర్గం ఆందోళనకు దిగింది. ఇది చల్లారక మునుపే ఎప్పటి నుంచో చాపకింద నీరులా ఉన్న ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ పై వ్యతిరేకత ఒక్కసారిగా భగ్గుమంది. ఆ సెగ్మెంటు నుంచి శ్రీకాకుళం నగరం వరకు ఈ గ్రూపుల గోల పాకింది. నగరంలోని పీఎన్ కాలనీకి సమీపంలో గల కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే కిరణ్‌కు వ్యతిరేకంగా అసమ్మతి వాదులు సమావేశం నిర్వహించి, రానున్న ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ ఇస్తే ఓడిస్తామంటూ బహిరంగంగానే సవాల్ విసరడం హాట్ టాపిక్ గా మారింది.ఎమ్మెల్యే కిరణ్ కుమార్‌కు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చెలరేగిన వివాదం తారాస్థాయికి చేరింది. అప్పటి నుంచి కిరణ్ కు వ్యతిరేకంగా వైసీపీ సీనియర్ నాయకులు బల్లాడ జనార్ధన్ రెడ్డి, జరుగుళ్ల శంకర్ తో పాటు మరికొంత మంది గతంలో లావేరులో రహస్య సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేపై తిరుగుబాటు ప్రదర్శించారు. దీనిపై ఆ పార్టీలో ప్రముఖులైన విజయసాయిరెడ్డి, విజయ నగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ రెడ్డి ఓదార్చడంతో కాస్త సద్దుమణిగిందనుకున్నారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ ఓ వర్గం ఆదివారం ఎచ్చెర్ల నుంచి శ్రీకాకుళం నగరం వరకూ భారీ ర్యాలీ చేపట్టింది. వందలాది మంది తరలిరావడంతో ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఏం జరుగుతోందని అందరూ చర్చించుకుంటున్నారు. ఇది ఆ పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది. నాయకుల మధ్య అంతర్గత పోరుతో నలిగిపోతున్న తరుణంలో ఎమ్మెల్యే ఏకపక్ష ధోరణితో వర్గపోరు తీవ్రమైందని ఓ వర్గం బాహాటంగానే విమర్శిస్తోంది. వైసీపీకి చెందిన సిట్టింగ్



ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పై కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడ్డారని అదే పార్టీ నేతలు బహిరంగ విమర్శలు దిగుతున్నారని అన్నారు.ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో సొంత పార్టీ నుంచి అసమ్మతి స్వరాలు వినిపించడంతో ఎమ్మెల్యే వర్గీయులు, సీనియర్ నేతలు కంగుతిన్నారు. వైసీపీ అధిష్టానం కూడా ఎమ్మెల్యే వైఖరిపై ఆగ్రహంతో నియోజకవర్గంలో ఆయన పని తీరుపై సర్వే చేయించిందని టాక్ లేకపోలేదు. అటు పాత పట్నం ఎమ్మెల్యేపై ఎలా ఓవర్గం తిరుగుబాటు చేశారో ఎచ్చెర్లలో కూడ అదే విధంగా రోడ్డెక్కడంతో ఆయా ఎమ్మెల్యేలలోనే కాకుండా అధికార పార్టీ నేతల్లో కూడ చర్చనీయాంశమైంది. ఇంటా, బయటా అసమ్మతితో ఇబ్బందిపడుతున్న ఎమ్మెల్యేలు, గొర్లె కిరణ్, రెడ్డి శాంతిలకు అభద్రతా భావం మొదలైందని చెప్పక తప్పదు. కొంతమంది ఎంపీపీ, జడ్పీటీసీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ పదవులలో కొనసాగుతున్న వారే నేరుగా ఢీ కొట్టేందుకు సై అంటున్నారు. ప్రత్యక్షంగా వ్యతిరేకిస్తుండడంతో రానున్న రోజుల్లో దీని ప్రభావం మరింత తీవ్రతరంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ పై సొంత పార్టీలోనే అసమ్మతి వెల్లువెత్తింది. ఎమ్మెల్యే మాకొద్దంటూ అసమ్మతి నాయకు ఆదివారం రోడ్డెక్కారు. జగన్ ముద్దు.. ఎమ్మెల్యే వద్దంటూ గొర్లె కిరణ్ కి వ్యతిరేకంగా భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ ఎచ్చెర్ల నుంచి శ్రీకాకుళం నగరంలోని పీఎన్ కాలనీలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ వరకు హైవే మీదుగా కొనసాగింది. జగన్ రావాలి.. కిరణ్ పోవాలి, జగన్ ముద్దు.. కిరణ్ వద్దు, టిక్కెట్ కిరణ్‌కు వద్దు.. వేరే ఎవరికైనా సై.. అంటూ నినాదాలతో ర్యాలీ సాగింది. ఎమ్మెల్యేను వ్యతిరేకిస్తూ ప్లకార్డులను అసమ్మతివాదులు పట్టుకుని ర్యాలీలో ముందుకుసాగారు. అవినీతి ఎమ్మెల్యేను రానున్న ఎన్నికల్లో గద్దె దింపుతామని సీనియర్ నాయకులతో పాటు కొందరు సర్పంచ్ లు, ఎంపీటీసీలు హెచ్చరించారు. ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా సమావేశం నిర్వహించారుఎమ్మెల్యే అయిన తరువాత ఆయన వ్యక్తిగత ప్రయోజనాలకు పాటుపడుతున్నారే తప్ప పార్టీ అభివృద్ధికి శ్రమించడం లేదన్నారు. ఆయన తీరుతో సీఎం జగన్మోహన్ రెడ్డికి మచ్చ మిగులుతుందన్నారు. పార్టీకి నష్టం చేస్తుండడంతో ఇక భరించలేక రోడ్కెక్కామన్నారు. వలంటీర్లను పెడితే అక్కడ కూడ అడ్డుకున్నారని, తన ఇంటి పేరు ఉందని ముగ్గురిని తీసేశారన్నారు. ఈ విషయం మంత్రి సత్తిబాబు దృష్టిలో పెట్టామని తెలిపారు. ఆయన జోక్యం చేసుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని కాదంటే ఎట్టి పరిస్థితిలో ఆయన వద్ద ఊడిగం చేయలేమని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ను వ్యతిరేకిస్తూ ఎచ్చెర్ల నుంచి శ్రీకాకుళం నగరం వైపు వస్తున్న బైక్ ర్యాలీని ఎచ్చెర్ల వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఆదివారం నిర్వహించే ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ అక్కడ ఎస్ఐ హైవేపై అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని వైసీపీ సీనియర్ నేతలు బల్లాడ జనార్ధన్ రెడ్డి, శంకర్ పోలీసులకు వివరించినప్పటికీ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అయితే కొందరు బైక్ లపై నగరంలోకి జారుకున్నారు. శ్రీకాకుళం నగరంలో ఎవరూ అడ్డుకోకపోవడంతో పీఎన్ కాలనీ సమీపంలో గల పంక్షన్ హాల్లో ఎమ్మెల్యే కిరణ్ పై తిరుగు బాటు సమావేశం యథావిధిగా నిర్వహించారు.

# మరో రెండు భారీ బహిరంగసభలు

**హైదరాబాద్ :**

వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా తెలంగాణ బీజేపీ దూకుడు పెంచుతోంది. కర్ణాటక ఫలితాలతో కాస్త నిరాశలో ఉన్న రాష్ట్ర బీజేపీ వర్గాలు.. మళ్లీ స్పీడ్ పెంచేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అందులో భాగంగా వచ్చే నెలలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించేందుకు బీజేపీ ప్లాన్ చేసింది. ఈ సభలకు జాతీయ అగ్రనేతలు కూడా రానున్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ వీటికి సంబంధించిన వివరాలను ప్రకటించారు.ఒక సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొననుండగా.. మరో సభలో జాతీయ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. సోమవారం చంపాపేటలో తెలంగాణ బీజేపీ కార్యవర్గ సమావేశాలు బండి సంజయ్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, ముఖ్య నేతలు హాజరుకానున్నారు. తెలంగాణలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారుఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. మే 30 నుంచి జూన్ 30 వరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. మోదీ ప్రభుత్వం గత 9 ఏళ్లల్లో తీసుకొచ్చిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణలో కేంద్ర పథకాలు అమలు కావడం లేదని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని చెప్పారు. కేంద్ర నిధులను సర్కార్ దారి మళ్లిస్తుందని అన్నారు. మోదీ నేతృత్వంలో చాలా విజయాలు సాధించినట్లు బండి చెప్పారు.బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బండి సంజయ్ తెలిపారు. పేదల కోసం మోదీ సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడలేకపోయిందని ఆరోపించారు. గరీబ్ కల్యాణ్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన వంటి పథకాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, బీజేపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి కరెంట్ కనెక్షన్లు ఇచ్చిందన్నారు. రైతు వేదికలకు కేంద్రం నిధులు ఇచ్చిందని, పేద ప్రజలకు కాపాడేది మోదీ మాత్రమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తోందని, అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలో ఉంటే ఎంతో మేలు జరిగే అవకాశముందని, డబుల్ ఇంజిన్ సర్కార్ అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని బండి సంజయ్ సూచించారు. పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం లేదని, ఇక్కడ అమలు చేస్తే పేదలకు ఎంతో లాభం జరుగుతుందన్నారు.

# పనబాక...కర్చీఫ్ వేసేసుకున్నారా

**గుంటూరు:**

రాబోయే ఎలక్షన్స్‌లో కచ్చితంగా బాపట్ల పార్లమెంటు స్థానం నుంచి కొత్త అబ్యర్థే రంగంలోకి దిగుతారన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత ఎంపీ ఇక్కడ నుంచి తిరిగి పోటీ చేయడానికి ఆసక్తి కనబరచడం లేదు. మాజీ మంత్రి మాత్రం పార్టీ ఆదేశిస్తే తాను పోటీకి సిద్దమంటున్నారు. ఈ ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గంపై పలువురు దళిత నాయకులు ఆసక్తి కనబరుస్తున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీల నుంచి కొత్త మొఖాలే రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తాయని మాత్రం భావిస్తున్నారు.బాపట్ల లోక్ సభ నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో ఎవరూ బరిలోకి దిగుతారా అన్న అంశంపై ఇప్పటి నుంచే చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో వైసిపి నుంచి నందిగం సురేష్ బరిలోకి దిగారు. టిడిపి నుంచి మాల్యాద్రి పోటీ చేసి సురేష్ చేతిలో ఓడిపోయారు. ఓటమి తర్వాత మాల్యాద్రి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గెలిచిన సురేష్ కూడా నియోజకవర్గంలో పర్యటించడం లేదని టాక్ నడుస్తోంది. గెలిచిన నాటి నుంచి కూడా సురేష్‌ను అనేక వివాదాలు వెంటాడుతున్నాయి. ఈయన రాజకీయాలు తాడికొండ ప్రాంతానికే పరిమితమయ్యాయి అనే వారు లేకపోలేదు. ఏంపీగా పార్లమెంట్‌లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తన గళం వినిపించడంలో విఫలమయ్యారని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. ఈ వివాదాలతో విసిగిపోయిన ఎంపీ నందిగం సురేష్ వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దిగే అభ్యర్థులు ఎవరూ అని పార్లమెంటు పరిధిలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.. పలానా వ్యక్తి ఇక్కడ నుంచి పోటీ చేస్తారంటూ ఓ పుకారు వదిలి జనం రియాక్షన్ తెలుసుకుంటున్నారు. కొద్ది రోజుల క్రితం బాపట్లలో టిడిపి నేత మాజీ ఎంపీ పనబాక లక్ష్మి పర్యటించారు. అధిష్టానం ఆదేశిస్తే వచ్చే ఎన్నికల్లో బాపట్ల నుంచి పోటీ చేస్తాననటంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడేక్కాయి. పనబాక లక్ష్మి కాంగ్రెస్ తరపున 2004, 2009లో బాపట్ల ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆమె కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరారు. తిరుపతి ఉపఎన్నికల్లో టిడిపి టికెట్‌పై పోటీ చేసిన ఆమె ఓడిపోయారు.ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీ చేయాలనే అంశంపై అనుచరులతో చర్చించి బాపట్ల సేఫ్ నియోజకవర్గంగా ఆమె భావిస్తున్నారు. ఇందులో భాగంగానే బాపట్లలో పర్యటించిన ఆమె అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధమని ప్రకటించారు. నియోజకవర్గంలో ఆమెకు మంచి పట్టు ఉంది. అంతేకాకుండా పొత్తులు కూడా ఉండే అవకాశం ఉండటంతో గెలుపు సులభమే అన్న ప్రచారం జరుగుతోంది.వచ్చే ఎన్ని కల్లో పోటీ చేసే వైసిపి అభ్యర్థిపై ఇంకా స్పష్టత రాలేదు. నందిగాం సురేష్ పోటీ చేస్తారా లేక మరొక అభ్యర్థా అన్న ప్రచారంపై ఇప్పుడప్పుడే స్పష్టత వచ్చే అవకాశం కనిపించటం లేదు. కొత్త అభ్యర్థే బరిలో ఉంటారని స్థానిక వైసీపీ నేతలు అంటున్నారు. తొందరగా అభ్యర్థిపై క్లారిటీ ఇవ్వాలని కూడా కార్యకర్తలు కోరుకుంటున్నారు. కార్యకర్తల అభ్యర్థనపై అధిష్టానం ఏవిధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

# వైసీపీ విక్టరీకి 4 ఏళ్లు

**విజయవాడ:**

ఏపీ సీఎం జగన్ అధికారంలోకి వచ్చి నేటితో నాలుగేళ్లు పూర్తి అవుతుంది. 50 శాతానికి పైగా ఓట్లు సంపాదిచి... 151 అసెంబ్లీ స్థానాలను, 22 ఏంపీ సీట్లను సాధించుకుంది. అయితే ఏపీ సీఎం జగన్ అధికారంలోకి రాకముందు చేసిన హామీలను.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేశామని చెబుతున్నారు అధికార పార్టీ నాయకులు. నాలుగేళ్ల పాలనలో 98.4 శాతం హామీలను నెరవేర్చామని వివరిస్తున్నారు. ప్రస్తుతం ప్రతీ కార్యకర్త ప్రజల దగ్గరకు వెళ్లి తాము చేసిన మంచి పనులు చూసే ఓటు వేయమని అడుగుతున్నట్లు తమ పాలను ఉందని సీఎం జగన్ చెప్పుకొస్తున్నారు.బలహీన వర్గాల రాజకీయ సాధికారతకు పెద్ద పీట వేస్తూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కీలక రాజకీయ పదవులు కట్టబెట్టింది కూడా తమ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. అలాగే రాష్ట్ర ప్రజలకు కలగా మిగిలిన మచిలీపట్నం పోర్ట్ నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వంలో సోమవారం శంకుస్థాపన చేశామని తెలిపారు. 4 బెర్తులతో దాదాపు 35 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఈ పోర్ట్‌ను నిర్మిస్తున్నట్లు వివరించారు. అలాగే కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటులో భాగంగా ఈ పోర్ట్‌ను జాతీయ రహదారి-216కి, గుడివాడ -మచిలీపట్నం రైల్వేలైన్‌కు అను సంధానం చేస్తున్నామని తెలిపారు. విద్య ద్వారానే కుటుంబాలు సహా సమాజం అభివృద్ధి సాధ్యమని నమ్మి, ఫీజుల నియంత్రణకై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడిం చారు సీఎం. గ్రామ, వార్డు సచివాలయాలు... జిల్లాల పునర్వ్యవస్థీకరణ ద్వారా పరిపాలన వికేంద్రీకరమ జరుగుతోందన్నారు. ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. 47 నెలల్లో డీబీటీ రూపంలో పేదల ఖాతాల్లో రూ.2.10 లక్షల కోట్లు జమ చేశామన్నారు. నామినేటెడ్ నుంచి కేబినెట్ వరకూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్ద పీట వేశామన్నారు. పంచాయతీ, మండల పరిషత్, జెడ్పీ, పురపాలక, ఉపఎన్నికల్లోనూ రికార్డు విజయాలు సాధించామన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఈ ప్రభుత్వానికి 1.16 కోట్ల కుటుంబాల మద్దతు లభించిం దన్ననారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు నీరాజనం పడుతున్నారని అన్నారు. అలాగే సంక్షేమ అభివృద్ధి పథకాలు, సుపరిపాలనతో ప్రజల నమ్మకం రెట్టింపు అయిందన్నారు. గ్రాండ్ విక్టరీకి నాలుగేళ్లు అయిన సందర్భంగా సోషల్ మీడియాలో 2024 హ్యాష్‌టాగ్ ట్రెండ్ అవుతోంది. మరోసారి అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్న వారు ఇందులో ట్వీట్లు చేస్తున్నారు. నాలుగేళ్ల పాలనలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, సాధించిన విజయాలు, అన్నింటినీ ప్రస్తావిస్తున్నారు నెటిజన్లు.

# వైసీపీ ఎమ్మెల్యే, టీడీపీ ఎంపీ...దోస్త్ మేరా దోస్త్





**విజయవాడ:**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ రాజకీయాల్లో ఆసక్తికర దృశ్యాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఒకరు ప్రతిపక్ష పార్టీ ఎంపీ.. మరొకరు అధికార పార్టీ ఎమ్మెల్యే.. ఇద్దరు ఒకరినొకరు ప్రశంసలు కురిపించుకున్నారు.. బాగా పనిచేస్తున్నారంటూ కితాబిచ్చుకోవడంతోపాటు.. రాజకీయాలు ఎన్నికలకే పరిమితం కావాలంటూ ఇదరువు నేతలు హితోక్తులు బోధించారు.. అభివృద్ధి పనుల్లో అధికార, విపక్షాలు కలిస్తే మంచిదంటూ వ్యాఖ్యానించారు. వారెవరో కాదు.. టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని నాని, వైసీపీ ఎమ్మెల్యే జగన్మోహన్‌రావు.. అయితే, టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని నాని ఇటీవల కాలంలో ఏం చేసినా చర్చే.. విజయవాడ లోక్‌సభ పరిధిలోని టీడీపీ నేతలతో ఆయనకు పడటం లేదు. కానీ.. నియోజకవర్గాల్లో ఆయన పనులు.. పర్యటనలు మాత్రం ఆగడం లేదు. తాజాగా ఎంపీ నిధులతో నందిగామ నియోజకవర్గంలోని తోటరావులపాడులో వాటర్ ట్యాంక్ నిర్మించారు. వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవానికి టీడీపీ ఎంపీ కేశినేని నానితోపాటు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు కూడా హాజరయ్యారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీల మధ్య రాజకీయం ఉప్పు నిప్పుగా ఉన్న తరుణంలో ఇలా టీడీపీ ఎంపీ.. వైసీపీ ఎమ్మెల్యే ఒకేచోట కనిపించడం చర్చగా మారింది.

ఎంపీ నానిని వైసీపీ ఎమ్మెల్యే శాలువాతో సత్కరిస్తే.. బదులుగా ఎమ్మెల్యే జగన్మోహన్‌రావును కూడా శాలువాతో గౌరవించారు ఎంపీ. ఇద్దరూ పక్క పక్కనే కూర్చుని మాట్లాడుకున్నారు. ఆపై కలిసే వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. రాజకీయాలు ఎన్నికలకే పరిమితం కావాలని చెప్పిన ఎంపీ కేశినేని నాని.. అక్కడితో ఆగకుండా వైసీపీ ఎమ్మెల్యే జగన్మోహన్‌రావు చక్కగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ నాలుగేళ్లుగా తనకు తెలుసు అన్నారు కేశినేని నాని. వాళ్ళు మంచి చేస్తున్నారు కాబట్టి ప్రశంసించాను అన్నారు. తనకు తెలిసినంత వరకు మొండి తోక బ్రదర్స్ చాలా మంచి వాళ్లు అని మరోసారి కితాబు ఇచ్చారు. ఇసుకలో వాటాలు, మైనింగ్‌లో వాటాలు ఇవ్వకపోతే ధర్నా చేసేలా బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేయబోనంటూ నాని సీరియస్ కామెంట్స్ చేశారు. బెజవాడ పార్లమెంట్‌కు ఎవరు మంచి చేస్తే వాళ్ళతో కలుస్తానన్నారు. తెలంగాణ కోసం గొంగళి పురుగునైనా ముద్దాడుతా అని కేసిఆర్ అంటే తాను బెజవాడ పార్లమెంట్ అభివృద్ధి కోసం ముళ్ళ పందితో అయినా కలుస్తాను అంటూ వ్యాఖ్యానించారు. ఎంపీగా ఉన్న తాను పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేయాలంటే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలన్నారు నాని. వైసీపీలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు ఉదయభాను, మొండి తోక సమన్వయము చేసుకోవటం వల్ల ఎంపీ ల్యాండ్ నిధులు ఇచ్చి పనులు చేస్తున్నాను అన్నారు. ప్రతిపక్షాలతో సిద్ధాంత పరమైన ఫైట్ ఉంటుందన్నారు కేశినేని నాని. బెజవాడ అభివృద్ధి కోసం ఎవరితోనైనా కలిసి పనిచేసేందుకు సిద్ధమని తెలిపారు. తాను ఢిల్లీ మనిషిని అన్నారు. ఎంపీగా ఉన్నా లేకపోయినా తనకు ఉన్న పరిచయాలతో బెజవాడ ప్రజలకు సేవ చేస్తానని చెప్పుకొచ్చారు. తాను ఏమన్నా మాట్లాడితే పార్టీ మారుతున్నా అని ప్రచారం చేస్తున్నారని ప్రత్యర్థులను ఎద్దేవా చేశారు. తన వల్ల టీడీపీకి నాలుగు ఓట్లు పడాలి అనే పనులే చేస్తానన్నారు. గడ్కరీ, చంద్రబాబుకి తాను శిష్యుడినని చెప్పుకొచ్చారు కేశినేని నాని. వెనుకబడిన బెజవాడ పార్లమెంట్ అభివృద్ధి కోసమే పని చేస్తానన్నారు. తన శ్వాస, ఊపిరి అన్నీ బెజవాడ పార్లమెంట్ కోసమే అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇక వైసీపీ ఎమ్మెల్యే జగన్మోహన్‌రావు వంతు వచ్చింది. ఆయన కూడా తగ్గేదే లేదన్నట్టుగా టీడీపీ ఎంపీ కేశినేని నానిని పొగడ్తల్లో ముంచెత్తారు.అయితే, నందిగామ వైసీపీ ఎమ్మెల్యేను ఎంపీ కేశినేని నాని ఎందుకు పొగిడారు..?స్థానిక టీడీపీ నేతలపై ఉన్న అక్కసుతోనే కేశినేని నాని గేర్ మార్చారా..?మాజీ ఎమ్మెల్యే సౌమ్య టీడీపీ నేత కేశినేని చిన్ని శిబిరంలో ఉన్నారా..? టీడీపీలోని ప్రత్యర్థులను ఇరుకున పెట్టేందుకే నాని వ్యూహం మార్చారా.. అనే ప్రశ్నలు ప్రస్తుతం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# టిక్కెట్ల కోసం పోటా పోటీ

**అదిలాబాద్:**

ఆదిలాబాద్ జిల్లాలోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో అధికార భారతీయ రాష్ట్ర సమితి పార్టీ టిక్కెట్ల కోసం పోటీ పెరిగింది. రాష్ట్రంలోని కొన్ని నియోజకవర్గాల్లో ప్రత్యామ్నాయ అభ్యర్థుల కోసం.. అధికార పార్టీ హైకమాండ్ వెతుకుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ప్రత్యర్థి నేతలు మరింత తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే మంచిర్యాల, నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ టిక్కెట్ల కోసం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీలు, ఓడిపోయిన అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన ప్రజాప్రతినిధిగా ప్రచారం చేసుకుంటూ మంచిర్యాల నుంచి టికెట్ కోసం పోటీ పడుతున్నారు. తన టిక్కెట్ కోసం ప్రచారం చేసేందుకు బ్రాహ్మణ సంఘాలు, వారి నేతలను కలుస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పురాణం సతీష్ క్రియాశీలక పాత్ర పోషించారు. మంచిర్యాల జిల్లా కోల్ బెల్ట్‌లో పార్టీని బలోపేతం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా భావించిన మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్‌రెడ్డి కూడా మంచిర్యాల నుంచి టికెట్ ఆశించారు. మంచిర్యాల నియోజకవర్గంలోని కోల్ బెల్ట్‌లో మంచి పట్టున్న అరవింద్ గతంలో రెండు సార్లు సిట్టింగ్ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు మద్దతు పలికి దివాకర్ గెలుపును ఖాయం చేశారు. అయితే మంచిర్యాల టిక్కెట్ తనకే కావాలని దివాకర్ రావు కోరుతున్నారు. అయితే, వయసు పైబడిన కారణంగా ఆయనను పరిగణనలోకి తీసుకోని పక్షంలో, ఆయన తన కుమారుడు విజిత్‌కు మంచిర్యాల టిక్కెట్ కావాలని కోరుతున్నారు.రాజకీయంగా చురుగ్గా ఉన్న విజిత్ గత నెలలో మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని గ్రామాల్లో పాదయాత్ర చేపట్టారు. ఇదిలా ఉంటే.. నిర్మల్ నుంచి రెండుసార్లు బీఆర్ఎస్ టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయిన కె.శ్రీహరిరావు ఆ తర్వాత మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి దూరంగా ఉన్నారు. కానీ శ్రీహరిరావు పట్టు వదలలేదు. ఇంద్రకరణ్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ, ఆయన నిరంకుశ, ఏకపక్ష నిర్ణయాలను ప్రశ్నిస్తూ, పార్టీ సీనియర్ నేతలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వి.శోభారాణి భర్త వి.సత్యనారాయణగౌడ్ కూడా నిర్మల్ నుంచి పార్టీ టిక్కెట్ కోసం లాబీయింగ్ చేస్తున్నారు.

# సిటీలో సైకిల్ ట్రాక్ లు

**హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నానాటికీ పెరిగిపోతుంది. వాహనాల నుంచి వచ్చే కాలుష్యం కారణంగా వాతావరణం తీవ్రంగా దెబ్బతింటోంది. వాయు, శబ్ధ కాలుష్యాలు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో నాన్- మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ ని ప్రోత్సహించే ప్రయత్నాల్లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో సైకిల్ ట్రాక్‌లను ప్రతిపాదించింది.వీటిలో మూడు ట్రాక్‌లు ఈ ఏడాది సెప్టెంబరు నాటికి అందుబాటులోకి రానున్నాయి. మరో మూడు ట్రాక్‌లు నవంబర్ నాటికి సైక్లిస్ట్‌లకు అందుబాటు లోకి వస్తాయని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. ఇందులో నర్సాపూర్ క్రాస్‌రోడ్స్- బాలానగర్ జంక్షన్ -జేఎన్‌టీయూ-హైదర్‌నగర్ వరకు ఒకటి.. ఐడీఎల్ లేక్- ఎన్‌హెచ్ 65- జేఎన్‌టీయూ - మూసాపేట్ మీదుగా రెయిన్‌బో విస్టా- ఐడీఎల్ లేక్ వరకు మరొకటి, ఐడీఎల్ జంక్షన్ నుంచి జేఎన్‌టీయూ జంక్షన్ వరకు మూడో ట్రాక్‌ను అందుబాటులోకి తేనున్నారు.ఇవే కాకుండా తార్నాక నుంచి మెట్టుగూడ మెట్రో స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా సైకిల్ ట్రాక్‌ను అభివృద్ధి చేయనున్నారు. నగరంలోని పశ్చిమ భాగంలో బయో డైవర్సిటీ జంక్షన్ నుండి లెదర్ పార్క్ వరకు ఒక ట్రాక్, రోలింగ్ హిల్స్ నుండి ఎఐజి హాస్పిటల్స్ వరకు మరొక ట్రాక్‌ను అభివృద్ధి చేస్తున్నారు. నవంబరు నాటికి ఈ ట్రాక్‌లు కూడా సైక్లిస్టులకు అందుబాటులోకి రానున్నట్లు అధికారులు తెలిపారు.జీహెచ్‌ఎంసీనే కాకుండా హెచ్‌ఎండీఏ సైతం సైకిల్ ట్రాక్‌లను అభివృద్ధి చేస్తోంది. ఖాజాగూడ క్రాస్‌రోడ్డు నుంచి నానక్‌రామ్‌గూడ రోటరీ వరకు హెచ్‌ఎండీఏ ఓ సైకిల్ ట్రాక్‌ను నిర్మించింది. ఈ సైకిల్ ట్రాక్‌లను ట్రాఫిక్ నుంచి వేరు చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. సైకిల్ ట్రాక్‌లకు ఇరువైపులా.. కాంక్రీట్ దిమ్మలను (బొల్లార్డ్స్) నిర్మించనున్నారు. ఇతర వాహనాలు సైకిల్ ట్రాక్‌లలోకి రాకుండా సైక్లిస్టులు సాఫీగా వెళ్లేందుకు ఈ ఏర్పాట్లు చేస్తు?న్నారు.

# బీసీ మంత్రమే...ఈ సారి తంత్రమా

**హైదరాబాద్:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాష్ట్ర రాజకీయం వేడెక్కుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ముఖ్యంగా కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ లో జోష్ పెరిగింది. బీజేపీలో వేడి పెరిగింది. అయితే, ప్రస్తుత అస్థిర పరిస్థితులలో ఈ ఉత్సాహం, ఈ వేడి ఎంతకాలం ఉంటుందో, ఏ మలుపు తిరుగుతుందో చూడవలసిందే కానీ, ఊహించి ముందస్తు జోస్యం చెప్పలేమని పరిశీలకులు సైతం ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. అయితే, 2018 ఎన్నికలకు 2023 ఎన్నికలకు మధ్య పోలిక పొంతన ఉండే అవకాశం లేదని, ఈ రెండు ఎన్నికల నడుమ టీఆర్ఎస్ ? బీఆర్ఎస్'లకు మధ్య ఉన్నంత వ్యత్యాసం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన రెండు ఎన్నికలలో కీలకంగా నిలిచిన తెలంగాణ సెంటిమెంట్, ఈ ఎన్నికలలో సైలెంట్. అయిపోయింది.ఇప్పుడు ఏ పార్టీ కూడా సెంటిమెంట్ ప్రస్తావన తీసుకురావడం లేదు. తెచ్చాం, ఇచ్చాం క్లెయిమ్స్ జోలికి వెళ్ళడం లేదు. ముఖ్యంగా బీఆర్ఎస్ అయితే అత్యవసరం అయితే తప్ప సెంటిమెంట్ అస్త్రాన్ని బయటకు తీయడం లేదు. అది ముగిసిన అధ్యాయం అన్న విధంగా వ్యవహరిస్తోంది. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్, ఇచ్చిన నాయకురాలు సోనియా గాంధీ అని చెప్పుకుంటూ హస్తం ఒక్క అవకాశం ఇవ్వండని ప్రజలను కోరుతోంది. ఇక బీజేపీ అయితే, మోదీ మంత్రం.. అమిత్ షా తంత్రం తప్పించి మరో విషయంపై దృష్టి పెట్టినట్లు కనిపించదు. సో ... తెలంగాణ తొలి రెండు ఎన్నికల్లో కీలక ప్రభావం చూపిన తెలంగాణ సెంటిమెంట్ ఇప్పటికీ చాలా వరకు కనుమరుగైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా సెంటిమెంట్ ను ఉపయోగిం చుకుని ఇంతవరకు గరిష్ట ప్రయోజనం పొందిన బీఆర్ఎస్ కొత్త బాట పట్టింది. జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పే ఉద్దేశంతో పార్టీ పేరుతొ పాటుగా పంథాను మార్చుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ స్టేట్ స్టేజి నుంచి వీఆర్ఎస్ తీసుకున్నారా? అన్నవిధంగా ఫోకస్ మొత్తం జాతీయ రాజకీయాల పైన కేద్రీకరించారు. ఈ నేపథ్యంలో 2023 ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఒరవడికి, కొత్త అధ్యాయానికి తెర తీస్తున్నాయని పరిశీలకులు భావిస్తునారు. అయితే తెలంగాణ సెంటిమెంట్ ప్రభావం లేక పోయినా, మూడు ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ క్యాస్ట్ కార్డును మరీ ముఖ్యంగా బీసీ కార్డును ప్రధాన అస్త్రం చేసుకునే ప్రయత్నాలు సాగిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా బీసీలను తమవైపు తిప్పుకోవాలన్న లక్ష్యంతో మూడు పార్టీలూ అడుగులు వేస్తున్నాయి. ఇందులో భాగంగానే బీజేపీ తెలంగాణ ప్రత్యేకంగా బీసీ డిక్లరేషన్ ను ప్రకటించింది. అధికారంలోకి వస్తే బీసీ జనాభా ఆధారంగా బడ్జెట్ లో కేటాయింపులు చేస్తామని హామీ ఇచ్చింది. బీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా, నామినేటెడ్ పదవుల్లో పెద్ద పీట, బీసీల్లోని చిన్న కులాలకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేసింది పల్లెపల్లెకూ బీసీ- ఇంటింటికీ బీజేపీ పేరుతో ఈ విషయాలన్నీ ప్రచారం చేస్తామని కమల దళం చెబుతోంది. అలాగే అతి త్వరలో లక్షలాది మందితో బీసీ గర్జన నిర్వహించేందుకు కూడా బీజేపీ సిద్ధమవుతోంది.అధికార బీఆర్ఎస్ మరోలా ముందుకెళ్తోంది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీసీలలో వెనకబడిన కులాలకు లక్ష ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించింది. ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా బీసీ నినాదంతో రాబోతుంది. తెలంగాణలో బీసీ పాలసీ తీసుకొస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించారు. త్వరలోనే రాష్ట్రంలో బీసీ గర్జన సభ పెడతామని ప్రకటించారు.రాష్ట్ర జనాభాలో బీసీ జనాభా అధికంగా ఉండడంతో సహజంగానే అన్ని పార్టీలు బీసీ ఓటు మీద కన్నేసి బీసీలను తమవైపు తిప్పుకునేందుకు ఏ పార్టీకి ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. నిజానికి, తెలంగాణలో ఇంతవరకు బీసీ, ఎస్సీ , ఎస్టీ, మైనారిటీ వరాలు బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపాయి. అయితే వచ్చే ఎన్నికల్లో ఆయా సామాజికవర్గాలు ఎటువైపు నిలుస్తాయనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా బీసీలు ఎటు మొగ్గుచుపుతారు, అనేది కీలకంగా మారింది.

# హీరోయిన్ డింపుల్ హాయతి పై క్రిమినల్ కేసు



పార్కింగ్ చేసిన వాహనాన్ని ఢీ కొట్టిన హీరోయిన్ డింపుల్ హాయతిపై పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే కారును మరో కారుతో ఢీ కొట్టి ధ్వంసం చేసిన వ్యవహారం ఇది. డింపుల్ తో పాటు డేవిడ్ అనే వ్యక్తి పై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. డీసీపీ వుంటున్న అపార్ట్ మెంట్ లోనే నటి డింపుల్, డేవిడ్ ఉంటున్నారు. ట్రాఫిక్ డిసిపి వాహనానికి డ్రైవర్ గా ఉన్న కానిస్టేబుల్ చేతన్ కుమార్ అక్కడి సెల్లార్ లో పార్కింగ్ చేస్తున్నారు. ఆయన వాహన పక్కనే నటి డింపుల్ హాయితి డేవిడ్ తమ వాహనాన్ పార్కింగ్ చేస్తున్నారు . ప్రతిరోజు డిసిపి వాహనానికి తొలగించడం కాలితో తన్నడం చేస్తున్నారు. ఈ నెల 14న డింపుల్ హాయతి తన వాహనంతో డిసిపి వాహనాన్ని ఢీ కొట్టింది. డీసీపీ డ్రైవర్ సీసీటీవీ ఫుటేజ్ ద్వారా వివరాలు తెలుసుకుని పోలీసులకు పిర్యాదు చేసాడు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ?

# పొంగులేటి వర్సెస్ పువ్వాడ

**ఖమ్మం :**

పువ్వాడపై బచ్చాగాన్ని నిలబెట్టి గెలిపిస్తానని పొంగులేటి అంటే, ఖమ్మం రాజకీయాల్లో పొంగులేటి ఒక బచ్చా అని పువ్వాడ కౌంటర్ ఇచ్చారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. పువ్వాడపై నేను పోటీ చేయడం కాదు బచ్చాగాన్ని నిలబట్టి గెలిపిస్తానని పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో పొంగులేటికి కౌంటర్ ఇచ్చారు మంత్రి పువ్వాడ. పొంగులేటి డబ్బు బలంతో విర్రవీగుతున్నారని విమర్శించారు. ఏ పార్టీలోకి వెళ్లాలో తేల్చుకోలేని దుస్థితిలో పొంగులేటి ఉన్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో ఉంటూ సొంత పార్టీ నేతలనే ఓడించేందుకు కుట్ర చేశారని పువ్వాడ ఆరోపించారు. పొంగులేటికి ఓ సిద్ధాంతం, విలువ లేవన్నారు. తనను తాను అతి ఊహించుకుంటాడని పొంగులేటిపై ఫైర్ అయ్యారు. ఖమ్మం రాజకీయాల్లో పొంగులేటి ఒక బచ్చా అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పేదలను దోచుకుంటున్న దోపిడీదారులంతా పొంగులేటి పంచన చేరుతున్నారని విమర్శించారు.పొంగులేటి డబ్బులకు ఖమ్మం ప్రజలు అమ్ముడుపోరని మంత్రి పువ్వాడ అన్నారు. బీఆర్ఎస్‌లో ఉండి బాగా సంపాదించి, అదే డబ్బుతో రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొంగులేటి పద్ధతి మార్చుకోవాలని సీఎం కేసీఆర్ చాలా సార్లు చెప్పారని అయినా ఆయన తీరు మారలేదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సాయంతో వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కాంట్రాక్ట్ తీసుకుని పనులు చేయకుండానే వందల కోట్లు దోచేశారని విమర్శించారు. ఏ పార్టీలోకి చేరాలో తేల్చుకోలేక ఫ్రస్టేషన్‌లో బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారన్నారు. పొంగులేటి ఆత్మీయ సమావేశాల్లో జనం లేకపోవడంతో ఫ్రస్టేషన్ లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.ఇటీవల జరిగిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ పై పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. పువ్వాడపై బచ్చాగాన్ని పెట్టైనా గెలిపిస్తానన్నారు. ఖమ్మంలో పువ్వాడ అజయ్ భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. మంత్రి అనుచరులు సామాన్యులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. మనుషులను కూడా గౌరవించలేని వ్యక్తి పువ్వాడ అజయ్ అని పొంగులేటి అన్నారు. ప్రజలు తలుచుకుంటే ఎంతటి వాడైనా ఇంట్లో కూర్చోవాల్సిందేనన్నారు. మంత్రి పువ్వాడను ఇంటికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. అధికారుల అండతో తన సభలను అడ్డుకునేందుకు మంత్రి పువ్వాడ ప్రయత్నిస్తున్నారని పొంగులేటి ఆరోపించారు. తెలంగాణ ప్రజలను మాటల గారడీతో మోసం చేసిన కేసీఆర్ కు రెండుసార్లు అధికారం ఇచ్చారన్నారు. అయితే మరోసారి మోసపోయేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. రైతులకు అందించే పథకాలను ప్రభుత్వం రద్దు చేసిందని, ఒక్క రైతుబంధు మాత్రమే అందించి ఏదో గొప్పపని చేసినట్లు చెప్పుకుంటున్నారన్నారు. కేసీఆర్ కుటుంబానికి ఆదాయం వచ్చే వాటిపై దృష్టి ఉంటుందే తప్పా, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

# ప్రియుడిపై మతమార్పిడి కేసు పెట్టిన యువతి

**భూపాల్ :**

విడుదలకు ముందు నుంచే రాజకీయంగా తీవ్ర వివాదం రేపిన 'ది కేరళ స్టోరీ' చిత్రం.. తాజాగా ఓ ప్రేమ జంట మధ్య చిచ్చు పెట్టింది. ఈ వివాదాస్పద చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ ప్రేమజంట ఈ చిత్రాన్ని చూసింది. అనంతరం ఇద్దరి మధ్య గొడవ చోటు చేసుకుంది. ఈ క్రమంలో ప్రియుడిపై యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ లో ఈ ఘటన చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇండోర్ ఖజ్రానా పోలీసు స్టేషన్ ప్రాంతంలో ఓ ప్రేమ జంట నాలుగేళ్లుగా కలిసి ఉంటోంది. ఉన్నత చదువులు చదివిన యువతి ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తుండగా.. యువకుడు మాత్రం 12వ తరగతి వరకే చదివాడు. ప్రస్తుతం ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. కాగా, ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన వివాదాస్పద చిత్రం 'ది కేరళ స్టోరీ'ని చూసొచ్చారు. ఇంటికొచ్చాక సినిమా విషయంలో ఇద్దరి మధ్య గొడవ చోటు చేసుకుంది. ఇది కాస్తా తారాస్థాయికి చేరుకోవడంతో.. యువతి పోలీసులను ఆశ్రయించింది.తనను ప్రేమ పేరుతో మోసం చేశాడని, తనపై అత్యాచారం చేశాడంటూ బాయ్‌ఫ్రెండ్‌పై కేసు పెట్టింది. ప్రస్తుతం అతనితో కలిసి జీవిస్తున్నట్లు తెలిపింది. పెళ్లి కోసం తనని మతం మార్చుకోవాలంటూ మానసికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. యువతి ఫిర్యాదు మేరకు సదరు యువకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసు అధికారి దినేష్ వర్మ వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మిల్లర్ల వేధింపులు...పంటకు నిప్పు

**వరంగల్ :**

మిల్లర్ల వేధింపులు తాళలేని రైతు ధాన్యం బస్తాలను దగ్ధం చేసి ఆందోళనకు దిగిన ఘటన మహబూబాబాద్‌లో జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి మిల్లుకు ధాన్యాన్ని చేర్చే క్రమంలో మిల్లర్ రైతును ఇబ్బందులకు గురి చేయడంతో ధాన్యం బస్తాలకు నిప్పంటించాడు.మిల్లర్ల వేధింపులు శృతి మించడంతో రగిలిపోయిన రైతు ధాన్యం బస్తాలకు నిప్పంటించి ఆందోళనకు దిగాడు. ఆరు గాలం శ్రమించి పండించిన పంటను విక్రయించేందుకు మధ్యలో దళారులు, మిల్లర్లు కుమ్మక్కై వేధింపులకు పాల్పడుతుండటంతో విసిగిపోయిన రైతు ధాన్యం బస్తాలకు నిప్పు పెట్టి నిరసన తెలిపాడు.తెలంగాణలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించిన తర్వాత మిల్లులకు ధాన్యం తరలించేందుకు సరైన ఏర్పాట్లు లేక పోవడంతో రైతులే తమ వాహనాల్లో పంపిస్తున్నారు.మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం నాగారం గ్రామంలోని ఓ మిల్లు వద్ద నిర్వాహకులు రైతును ధాన్యం తరలింపులో ఇబ్బందులకు గురిచేయడంతో రాత్రి ఓ రైతు ధాన్యం బస్తాలను దగ్ధం చేసి ఆందోళనకు దిగాడు. చిన్నగూడూరు మండలం విస్సంపల్లి గ్రామానికి చెందిన రైతు చిన్నాల భానుప్రకాష్ తన మూడు ఎకరాల్లో పండిన ధాన్యాన్ని గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రంలో విక్రయించారు. నిర్వాహకుల సూచన మేరకు పెద్దనాగారం స్టేజీలోని శ్రీశ్రీ అగ్రో ఇండస్ట్రీస్ పారాబాయిల్డ్ రైస్ మిల్లు వద్దకు సొంత ట్రాక్టర్‌లో ధాన్యాన్ని ఈ నెల 19న తరలించారు.ధాన్యం తరలించి రెండ్రోజులు గడిచినా ఆదివారం రాత్రి వరకు మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకపోవడంతో ఇదేమిటని వారిని ప్రశ్నించారు. దీంతో రైతు విక్రయించిన విస్సంపల్లి కొనుగోలు కేంద్రం ధాన్యాన్ని తమకు కేటాయించలేదని, ఆ ధాన్యాన్ని దిగుమతి చేసుకోమని సమాధాన మిచ్చారు. దీంతో రైతు తిరిగి కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లగాఅక్కడి సిబ్బంది అదే మిల్లుకు వెళ్లాలని సూచించారు. వారికి తాము అందజేసిన ట్రక్‌షీట్ చూపించాలని సూచించారు.రైతు తిరిగి ఆదివారం రైస్ మిల్లు వద్దకు వెళ్లి ధాన్యం దిగుమతి చేసుకోవాల్సిందిగా ప్రాధేయపడినా పట్టించుకోకుండా, అసభ్య పదజాలంతో దూషించారని రైతు ఆరోపించాడు. మిల్లర్ల తీరుకు నిరసనగా ట్రాక్టర్‌లో తెచ్చిన ధాన్యం బస్తాల్లో కొన్నింటిని కింద పడవేసి మిల్లు గేటు ఎదుట దహనం చేసి ఆందోళనకు దిగాడు. అక్కడే ఉన్న మిల్లు నిర్వాహకులు మంటలను అదుపు చేశారు. మిల్లర్లు సిండికేట్లుగా మారి రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతు ఆరోపించాడు

# జూలై మొదటి వారంలో తెలంగాణకు ప్రియాంక

**హైదరాబాద్ :**



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ మరోసారి తెలంగాణ పర్యటనకు రానున్నారని తెలుస్తోంది. ఈ నెలలో హైదరాబాద్‌లో జరిగిన యూత్ డిక్లరేషన్ సభలో ఆమె పాల్గొని తెలంగాణ కాంగ్రెస్ క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ ఏడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రియాంకగాంధీ మరోసారి రాష్ట్ర పర్యటనకు వచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం. జూన్ చివరివారం లేదా జులై మొదటివారంలో ప్రియాంకగాంధీ తెలంగాణ పర్యటనకు వచ్చేందుకు షెడ్యూల్ ఫిక్స్ అయినట్లు రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభకు టీపీసీసీ ప్లాన్ చేస్తోంది. ఈ సభలో బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించనున్నారని సమాచారం. ఈ సభకు పాల్గొనేందుకు ప్రియాంకగాంధీ రానున్నారని తెలుస్తోంది. ఈ నెలలో హైదరాబాద్‌లో జరిగిన యూత్ డిక్లరేషన్ సభలో ప్రియాంకగాంధీ పాల్గొన్నారు. కర్ణాటక ఎన్నికల ప్రచారం ముగించుకుని నేరుగా హైదరాబాద్‌కు వచ్చారు. సభలో పాల్గొని యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన అంశాలను ఆమె స్వయంగా చదివి వినిపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా హామీలను అమలు చేస్తామంటూ హామీ ఇచ్చారు. ప్రియాంక గాంధీ సభతో రాష్ట్రంలో కాంగ్రెస్ క్యాడర్‌కు సరికొత్త ఉత్సాహం వచ్చింది. దీంతో మరోసారి ప్రియాంకగాంధీతో సభ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోన్నారు. కర్ణాటక ఎన్నికలు ముగియడంతో తెలంగాణపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి పెట్టింది. కర్ణాటక గెలుపుతో వచ్చిన ఉత్సాహంతో రాష్ట్రంలో వరుస సభలు, సమావేశాలతో దూసుకెళ్లాలని భావిస్తోంది. ఇప్పటికే రేవంత్ రెడ్డి తొలి విడత పాదయాత్ర పూర్తవ్వగా.. త్వరలో మరో విడత పాదయాత్ర చేపట్టనున్నారు. ఇక సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర గత నెల రోజులుగా కొనసాగుతూనే ఉంది. భట్టి పాదయాత్ర కూడా కాంగ్రెస్‌కు మైలేజ్‌ను తీసుకొచ్చింది. ఇదే జోష్‌ను కొనసాగిం చేందుకు రాష్ట్రంలో బహిరంగ సభలకు టీ కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది.ఈ బహిరంగ సభలలో వర్గాల వారీగా డిక్లరేషన్లు ప్రకటించనుంది. ఇప్పటికే వరంగల్ సభలో రాహుల్ గాంధీ స్వయంగా పాల్గొని రైతు డిక్లరేషన్ ప్రకటించగా.. ఇటీవల హైదరాబాద్‌లో ప్రియాంకగాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. త్వరలో బీసీ, మహిళా, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లను కూడా ప్రకటించనున్నారు. మహిళా డిక్లరేషన్ ప్రకటించడానికి సోనియా గాంధీని తీసుకురావాలని టీపీసీసీ భావిస్తోంది. జాతీయ అగ్రనేతలతో ఈ డిక్లరేషన్లను ప్రకటించేలా ప్లాన్ చేశారు. డిక్లరేషన్లను ప్రకటించడమే కాకుండా.. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా అడుగులు వేస్తోన్నారు. డిక్లరేషన్ల గురించి జోరుగా ప్రచారం చేయాలని టీ కాంగ్రెస్ భావిస్తోంది.

# కాంగ్రెస్ లో వేరుకుంపటి పాలిటిక్స్

**హైదరాబాద్ :**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయంతో తెలంగాణలోనూ అదే రిపీట్ అవుతుందని పీసీసీ చీఫ్ రేవంత్ ఇటీవల ధీమా వ్యక్తం చేశారు. అక్కడి గెలుపుతో హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లోనూ సంబురాలు జరిగాయి. పలువురు సీనియర్ నేతలు కూడా హాజరయ్యారు. కర్ణాటక విజయంతో తెలంగాణలోని కాంగ్రెస్ కేడర్‌లో జోష్ పెరిగింది. కానీ వారిని నడిపించే సీనియర్ నాయకులు మాత్రం స్తబ్దుగా ఉన్నారు. పట్టీపట్టనట్లుగా సైలెంట్ అయిపోయారు.కర్ణాటకలో పార్టీ విజయానికి అన్ని స్థాయిల్లోని లీడర్లు ఐక్యంగా ఉండడమే కారణమని గొప్పగా చెప్పుకుంటున్నా తెలంగాణలో యూనిటీపై మాత్రం పెదవి విరుస్తున్నారు. ఐక్యంగా ఉండి పనిచేసి తెలంగాణలో పార్టీని పవర్‌లోకి తెచ్చినా ఆ క్రెడిట్ మొత్తం పీసీసీ చీఫ్‌కు వ్యక్తిగతంగా దక్కుతుందనే భావనతో ఉన్నారు. ఈ కారణంగానే సీనియర్లు ఎవరికివారే అనే తరహాలో ఉండిపోయారు. తెలంగాణలో అధికార పార్టీ మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని, అది కాంగ్రెస్‌కు కలిసొస్తుందనే అభిప్రాయంలో నేతల మధ్య ఎలాంటి తేడాలూ లేవు. అందరూ గట్టిగా కొట్లాడితే బీఆర్ఎస్‌ను ఓడించడం ఖాయమనే భావనతోనే ఉన్నారు. కానీ ఐక్యం కావడంలో ఎవరి అభిప్రాయాలు వారికున్నాయి.గెలిస్తే రేవంత్ హీరో అయిపోతారని, విడివిడిగా సీనియర్లు చేసిన కృషికి తగిన గుర్తింపు లేకుండా పోతుందనేది పలువురి సీనియర్ల వాదన. ఈ కారణంగానే సీనియర్లు చాలామంది పార్టీకి సంబంధించిన ఉమ్మడి కార్యాచరణలో పాలుపంచుకోడానికి సుముఖంగా లేరు. పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జున్ ఖర్గే లాంటి నేతలు వచ్చినప్పుడు మాత్రం వేదికల మీద కనిపిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని సీనియర్ నేతలు కోరుకుంటున్నప్పటికీ కర్ణాటక విజయాన్ని స్థానికంగా మైలేజ్ పొందేలా యాక్టివిటీస్ చేపట్టలేదు. జిల్లాల్లో ర్యాలీలు, సంబురాలు లాంటి సెలబ్రేషన్స్ చేయకుండా సైలెంట్‌గా ఉండిపోయారు. సొంత జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఇలాంటి ప్రోగ్రామ్స్ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ప్రజల్లో వ్యక్తిగతంగా గుర్తింపు పొందే అవకాశమున్నా ఆ దిశగా ఆలోచించలేదు. రాష్ట్ర పార్టీ నాయకత్వం సైతం జిల్లాల్లో విజయోత్సవ ర్యాలీల తరహాలో ప్లానింగ్ ఇవ్వలేదు. పీసీసీ చీఫ్‌తో చాలామంది సీనియర్లు అంటీ ముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు.చాలా కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. రకరకాల కారణాలతో గైర్హాజరవుతున్నారు. దీనికి తోడు వ్యక్తిగత ఇమేజ్ పెంచుకోడానికి పాదయాత్రలు చేసుకుంటున్నారు. కర్ణాటకలో విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం ఐక్యంగా ఉండడం ద్వారానే విజయం సాధ్యమైందని జాతీయ, రాష్ట్ర నేతలంతా బహిరంగంగానే చెప్తున్నారు. కానీ తెలంగాణ విషయంలో అలాంటి ఐక్యత సాధ్యమేనా అనే అనుమానాలు ఉన్నాయి.సోషల్ మీడియా ద్వారా ఉద్దేశ పూర్వకంగానే తన ప్రతిష్టను దిగజార్చే పనులు జరుగుతున్నాయంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించారు. అలాంటి పోస్టులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు కంప్లైంట్ కూడా చేశారు. ఇక పలువురు సీనియర్ నేతలు గాంధీభవన్‌కు రావడమే గగనమై పోయింది. వ్యక్తిగతంగా ఇమేజ్ పెంచుకోవడం, వారి స్థానాన్ని పదిలం చేసుకోవడంపై చూపించిన ఆసక్తిని పార్టీ కోణం నుంచి ఆలోచించడంలేదనే వాదన బలంగా వినిపిస్తున్నది.అన్ని స్థాయిల్లోని నాయకత్వాన్ని కలుపుకుపోవడంలో పీసీసీ చీఫ్ విఫలమయ్యారనేది సీనియర్ల వాదన. పార్టీ నాయకత్వాన్ని జీర్ణించుకోలేక వేరుకుంపటి పాలిటిక్స్ నడిపిస్తున్నారన్నది రేవంత్ ఆరోపణ. ఈ రెండు రకాల అభిప్రాయాలతో పార్టీ సమిష్టి పనివిధానం వర్కవుట్ కావడంలేదని, ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది హైకమాండ్ ఆవేదన. అగ్రనేతలతో భారీ స్థాయి మీటింగుల నిర్వహణ, డిక్లరేషన్‌లతో వివిధ సెక్షన్ల ప్రజలకు దగ్గరవ్వాలన్నది రేవంత్ ప్లాన్. సొంత పార్టీ నాయకుల సహకారం ఉన్నా లేకున్నా ప్రజాబలంతో పైచేయి సాధించాలని, పవర్‌లోకి రావాలని భావిస్తున్నారు.

# తాత్కాలిక సర్దుబాటుగా ఆర్బిఐ రూ.2000 నోటును ప్రవేశపెట్టింది

## రూ.2000 రద్దు నిర్ణయంతో సామాన్యులకి కలిగిన నష్టం లేదు-బీజేపీ నాయకురాలు విజయశాంతి

**హైదరాబాద్ :**



రిజర్వ్ బ్యాంక్ 2 వేల రూపాయల నోటును రద్దు చేసిన తదినంతర పరిణామాలపై బీజేపీ నాయకురాలు విజయశాంతి స్పందించారు. రిజర్వ్ బ్యాంక్ 2 వేల రూపాయల నోటును చెలామణీ నుంచి ఉపసంహరిం చుకోవడంతో కొన్ని వర్గాలు మళ్లీ గుండెలు బాదుకోవడం మొదలుపె ట్టాయని చెబుతూ ఫేస్‌బుక్ వేదికగా పోస్ట్ పెట్టారు. 2016లో రూ.500, రూ.1000 నోట్ల రద్దు జరిగినప్పుడే కేవలం తాత్కాలిక సర్దుబాటుగా మాత్రమే రూ.2000 నోటును ప్రవేశపెడుతున్నామని రిజర్వ్ బ్యాంక్ స్పష్టంగా చెప్పిందన్నారు. ప్రస్తుతం అదీగాక కొద్దో గొప్పో నోట్లు ఉన్నవాళ్లు మార్చుకోవడానికి 4 నెలల సమయం కూడా ఇచ్చిందని విజయశాంతి పేర్కొన్నారు. అందువల్ల ఈ నిర్ణయంతో సామాన్యులకి కలిగిన నష్టం ఏమీ లేకున్నా... ఏదో కొంపలు మునిగిపోతున్నట్టు ఆ వర్గాలు వ్యతిరేక ప్రచారానికి దిగాయన్నారు. “2016లో నోట్ల రద్దు జరిగినప్పుడు ఎన్ని నోట్లు మురికికాల్వల్లో కనిపించాయో... ఎంత నల్లధనం అగ్నికి ఆహుతైందో చెప్పాల్సిన పని లేదు. ఇతర రాజకీయ పార్టీల్ని దెబ్బకొట్టడానికే ఈ నిర్ణయం జరిగిందని కొందరు అంటున్నారు. అదే నిజమైతే కర్ణాటక ఎన్నికలకి ముందే ఈ నిర్ణయం వెలువడి ఉండేది. నిజానికి ‘గులాబీ’ నోటు రద్దుతో గుండెలు బాదుకుంటున్నవాళ్లు ఎవరైనా ఉంటే అది తెలంగాణలోని అధికార ‘గులాబీ’ దళం తప్ప ఇంకెవరూ అయి ఉండరు. రాష్ట్రంలో పెచ్చురిల్లిన అవినీతి, అక్రమార్జన తీరుని గమనిస్తే అధికారగణం దగ్గర తప్ప ఇంకెక్కడా ఈ 2 వేల నోట్ల కుప్పలు భారీగా కనిపించే పరిస్థితి లేదు. అందుకే ప్రజల నుంచి ఎలాంటి వ్యతిరేకతా లేకపోయినా ‘గులాబీ’ నేతలు మాత్రం గుబులెక్కి శివాలెత్తిపోతున్నరు. లక్షల కోట్ల 2 వేల రూపాయల నోట్లు ‘గులాబీ’ రంగే కదా! బీఆర్ఎస్ పేర దేశమంతా తోరణాలు కట్టుకోర్రి, నోట్ల రద్దే లేకుంటే ఈ దోపిడీ నోట్ల పంపిణీ దేశమంతా జరిపించేవారు మీరు, రాజ్‌దీప్ సర్దేశాయ్ అనే జర్నలిస్ట్ బయటకు చెప్పిన నిజాల ప్రకారం” అని పేర్కొన్నారు.

# మైనర్లు సెల్ ఫోన్ తో డ్రైవింగ్

**పెద్దపల్లి**

చట్టాలు వీరికి చుట్టాల్లా మారినట్లు ఉన్నాయి. మమ్మల్ని ఎవరు ఏమి చేయరనే దీమా లేక పోలీసులు మన వాళ్ళు అనే ధైర్యం కావచ్చు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మైనర్లు రయ్.. రయ్... రయ్... అంటూ ద్విచక్ర వాహనాలు నడుపుతుంటే... వెనకాల మరొకరిని ఎక్కించుకొని సెల్ ఫోన్ తో మాట్లాడుతూ డ్రైవింగ్ చెల్తా హై అంటున్నారు మరికొందరు. ఇక త్రిబుల్ సవారి అయితే లెక్కేదు. పోలీసులు క్యా కరెంగే అనుకుంటున్నారేమో. మరి వీరికి చట్టాలంటే పట్టాదా అంటే వడ్డించే వారు మన వారైతే ఏ బంతిలో కూర్చున్నా బాధ లేదు కావచ్చు. నిబంధనలు కఠినంగా అమలు చేయాల్సిన వాళ్లే పక్షపాతం చూపితే ఇలాగే ఉంటుంది. సామాన్యునికి ఒక న్యాయం, తెలిసిన వారికి మరో న్యాయం. అందుకే చాలా మంది నిబంధనలు పాటిస్తుంటే కొంతమంది పోలీసులకు దగ్గర వ్యక్తులు, రాజకీయ నేతల వాళ్ళు మాత్రం చట్టం మన చుట్టాలు అన్నట్లుగా వ్యవహరిస్తు న్నారు. బండి పట్టుకున్నారని ఫోన్ చేస్తే చాలు క్షణాల్లో వారికి చలాన్ పడదు, బండి ముట్టుకోరు. ఇటు ట్రాఫిక్ పోలీస్ అయినా అటు సివిల్ పోలీస్ అయినా ఫోన్ వచ్చిందంటే అంతే మరి. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పలు పనుల నిమిత్తం పెద్దపల్లికి వస్తే భయం ఎక్కడ ఫోటో కొడుతారో, చాలాన్ రాస్తారో అని. అదే వాళ్ళ కళ్ల ముందు తెలిసిన వారు ముగ్గురు వెళ్లినా ఇబ్బంది లేదు, మొబైల్ వాడిన సమస్య రాదు.వేసవి సెలవులు రావడంతో పలువురు తల్లితండ్రులు వారి పిల్లలకు బైక్ లు ఇచ్చి చిన్న చిన్న పనులకు బయటకు పంపితే వారికి కోతికి కొబ్బరికాయ దొరికినట్లే. ఒకరికి తోడుగా మరొకరిని తీసుకొని వెళ్తున్నారు. రైడింగ్ చుస్తే పక్క వాళ్ళకు భయం పుట్టించేలా ఉంటున్నది. అతివేగం ఎంత ప్రమాదమని తెలిసినా, మైనర్లకు బండ్లు ఇవ్వవద్దని తల్లితండ్రు లకు తెలిసినా అడుగడుగునా నిర్లక్ష్యం. చిన్న నిర్లక్ష్యం వారితో పాటు ఎదుటివారి ప్రాణాలకు ఇబ్బందులు తెచ్చి పెడుతున్నా మనకు ఎందుకు ఆలోచన రావడం లేదు. మైనర్లు బైక్ లు నడిపి ప్రమాదాలకు గురైన సంఘటనలు అనేకం ఉన్నా యి. ఈ విషయంలో మైనర్ల తల్లితండ్రులు ఆలోచించాలి. చట్టాలు అందరికి సమానమే అని స్పృహ ను తల్లితండ్రులు పిల్లలకు అవగాహన కల్పిస్తే బాగుంటుంది. అలాగే డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడితే జరిగే ప్రమాదాల గురించి ఎన్ని సార్లు పోలీసులు



వివరించినా ద్విచక్ర వాహనాల దారుల్లో మార్పు రావడం లేదు. పలు కూడల్లలో సోదాలు, తనిఖీలు చేపట్టినా, పలువురు కోర్టుకు పంపినా మార్పు రావడం లేదు. తమనే టార్గెట్ చేసున్నారని కొంతమంది ఆరోపణలు చేస్తున్నా ప్రాణం పోతే తిరిగి రాదనే విషయాన్ని అందరు గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏది ఏమైనా ఇలాంటి వారి విషయంలో పోలీసులు కొంత కఠినంగా ఉండాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

# ఇంటి ఆవరణలోనే బావిని తొవ్వేశాడు

**గుక్కెడు నీళ్ల కోసం పడరాని పాట్లు..**

**తల్లి బాధను చూడలేక తల్లడిల్లిన బాలుడు**

**ముంబై :**



గొంతు తడుపుకుందామంటే కూడా కిలోమీటర్ల మేర వెళ్లాల్సిందే. నీటి కష్టాలు ఉన్న ప్రాంతంలో పుట్టిన ఓ బాలుడు.. రోజూ చెరువుకు వెళ్లి నీళ్లు తెస్తున్న తల్లి బాధను చూడలేకపోయాడు. మండుటెండల్లోనూ కాలినడకన వెళ్లి ఆమె బిందెలతో నీళ్లు తేవడాన్ని తట్టుకోలేక పోయాడు. తల్లి పడుతున్న కష్టాన్ని తీర్చాలనుకున్నాడు. ఇక ఏ మాత్రం ఆలోచించకుండా ఇంటి ఆవరణలోనే బావిని తొవ్వేశాడు. భూగర్భం నుంచి ఉబికి వచ్చిన స్వచ్ఛమైన జలాలను చూసి ఆ బాలుడితో పాటు కుటుంబ సభ్యులు మురిసిపోయారు. తల్లి నీటి కష్టాలు తీర్చిన కుమారుడిపై స్థానికులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాకు చెందిన 14 ఏళ్ల కుర్రాడు ప్రణవ్ 9వ తరగతి చదువుతున్నాడు. ప్రణవ్ తల్లిదండ్రులు దర్శన, వినాయక సాల్కర్ రోజు వారీ కూలీలు. అయితే వారు ఉంటున్న దవంగే పడా ఏరియాలో నీటి కష్టాలు ఉన్నాయి. దీంతో తల్లి దర్శన ప్రతి రోజు సమీపంలో ఉన్న ఓ చెరువు వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చేది. మండుటెండల్లోనూ ఆమె నీళ్ల కోసం పడరాని పాట్లు పడేది. తల్లి కష్టాన్ని చూసి తట్టుకోలేకపోయిన ప్రణవ్.. తనకు సమయం దొరికినప్పుడల్లా.. ఇంటి ఆవరణలోనే ఓ బావిని తవ్వాడు. ఆ తర్వాత భూమిలో నుంచి స్వచ్ఛమైన జలాలు ఉబికి వచ్చాయి. ఇక ఇప్పుడు తల్లి చెరువుకు వెళ్లడం లేదు. బావిలో ఊరుతున్న నీటినే తాగడానికి, ఇతర అవసరాలకు వినియోగి స్తున్నారు.ఈ సందర్భంగా ప్రణవ్ తల్లి దర్శన మాట్లాడుతూ.. తన కుమారుడు బావి తవ్వడంతో ఇప్పుడు నీటి కష్టాలు తీరాయి. ఇప్పుడు చాలా సంతోషంగా ఉంది. తన కొడుకును చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని ఆమె ఆనందభాష్పాలు రాల్చారు.తండ్రి వినాయక్ మాట్లాడుతూ.. ప్రణవ్ బావి తవ్వుతున్న సమయంలో తాను కేవలం అడ్డొచ్చిన రాళ్లను మాత్రమే బయటకు తీశాను. మిగతా పనంతా ప్రణవే చేశాడని తెలిపాడు. బావిలో నీరు చూసినప్పుడు తన కుమారుడి కష్టం గుర్తొస్తుంది. మొత్తానికి సంతోషంగా ఉందన్నాడు. అయితే మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణ రాష్ట్రంలో నీటి కష్టాలు లేవు. ఉద్యమ రథసారథి కేసీఆర్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మిషన్ భగీరథ అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని ఆవాసాలకు సురక్షితమైన మంచినీటిని అందిస్తున్నారు. ఇంటింటికీ నల్లా అందించి.. ఆడబిడ్డల నీటి కష్టాలు తీర్చారు కేసీఆర్. ఇప్పుడు తెలంగాణలో నీళ్ల బిందెల ప్రదర్శనలు లేవు. నీళ్ల కోసం మహిళలు బిందెలతో కాలినడకన వెళ్తున్న దృశ్యాలు కనిపించడం లేదు. అందుకే మహారాష్ట్రలోని పలు జిల్లాల ప్రజలు తమకు కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారు.

# మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్ సక్సెస్

**రాజన్న సిరిసిల్ల :**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కోనారావుపేట మండలం మల్కపేట గ్రామంలో ప్యాకేజీ ? 9లో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న 3 టీఎంసీ సామర్థ్యం గల మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్ సక్సెస్ అయింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ కేటీఆర్ ఆదేశాల మేరకు మల్కపేట రిజర్వాయర్ ట్రయల్ రన్‌ను చేపట్టేందుకు అధికారులు పక్షం రోజులుగా క్షేత్ర స్థాయిలో రాత్రింబవళ్లు శ్రమించారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పంపుహౌస్‌లో మోటర్లను ప్రారంభించి గోదావరి జలాలను మంగళవారం ఉదయం 7 గంటలకు మల్కపేట జలాశయంలోకి ఎత్తి పోశారు. ట్రయల్ రన్ పనులను ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎన్ వెంకటేశ్వర్లు, ఎత్తిపోతల సలహాదారు పెంటా రెడ్డి, ఎంఆర్‌కే ఈఆర్, డబ్ల్యూపీఎల్ ఏజెన్సీల ప్రతినిధులు దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. ప్యాకేజీ -9 కార్యనిర్వహక ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి ట్రయల్



రన్ సమన్వయ బాధ్యతలు చూసారు. మల్కపేట రిజర్వాయర్ నిర్మాణంతో 60 వేల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందడం తో పాటు 26,150 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కానుంది. మల్కపేట రిజర్వాయర్ నిర్మాణంతో వేములవాడ, సిరిసిల్ల నియోజక వర్గాలలోని రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి. రూ.504 కోట్లతో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్‌ను త్వరలోనే ప్రారంభించనున్నారు.

# తొలగించిన ఆర్టిజన్ లు తిరిగి విధుల్లోకి

**హైదరాబాద్**

విధులకు గైర్ హాజరై విధుల్లో నుండి తొలగించిన ఆర్టిజన్లను తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రకటించారు. వాస్తవానికి ఔట్ సోర్సింగ్ పేరుతో విధులు నిర్వర్తిస్తున్న ఆర్టిజన్లను దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఅర్ మానవతా దృక్పథంతో క్రమబద్ధీకరించిన నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అదే మానవీయ కోణంలోనే 196మంది ఆర్టిజన్ లను తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్లు మంత్రి జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.సమ్మె పేరుతో విధులకు గైర్ హాజరైన 196 మంది ఆర్టిజన్లను విధుల్లో నుండి శాశ్వతంగా తొలగిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. దీనితో ఆర్టిజన్ల సంఘాల తరఫున మలక్ పేట శాసనసభ్యులు అహ్మద్ అబ్దుల్లా బలాల ఆద్వర్యంలో ఆర్టిజన్ సంఘాల ప్రతినిధులు మంగళవారం ఉదయం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ట్రాన్స్కో & జెన్కో సి యం డి దేవులపల్లి ప్రభాకర్ రావు,టి యస్ యస్ పి డి సి యల్ సి యం డి రఘుమా రెడ్డి లతో చర్చలు జరిపారు. మజ్లిస్ యం యల్ ఏ అహ్మద్ అబ్దుల్లా బలాల అభ్యర్ధన మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి జగదీష్ రెడ్డి ఆర్టిజన్ లను మానవీయ దృక్పథం తో తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. అదే సమయలో ఈ తరహ సంఘటనలు పునావృతం కాకూడదని మంత్రి జగదీష్ రెడ్డి ఆర్టిజన్ సంఘాల ప్రతినిధులకు సూచించారు. పునరావృతం అయితే ఉపెక్షింది లేదని ట్రాన్స్కోడ జెన్కో సి యం డి దేవులపల్లి ప్రభాకర్ రావు హెచ్చరించారు.

# నలుగురు దొపిడి దొంగలు అరెస్టు

**మదనపల్లె**

దారిదోపిడి కేసులో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండుకు పంపామని మదనపల్లె డిఎస్పీ కేశప్ప, తాలుకా సిఐ సత్యనారాయణ తెలిపారు. డిఎస్పీ, సిఐల కథనం మేరకు వివరాలిలా వున్నాయి.అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణం వడ్డిపల్లికి చెందిన రవీంద్ర, భరతకుమార్,బసినికొండకు చెందిన శ్రీనా, నవీన్ ఈనెల 20వ తేది అర్ధరాత్రి దేవతనగర్ నుంచి రంగారెడ్డికాలనీకి వెళ్లటానికి బాబునగర్ కు చెందిన కుమార్ బాబు ఆటోను అద్దెకు మాట్లాడుకున్నారు. రంగారెడ్డికాలనీకి వెళ్లిన తరువాత నలుగురు ఆటో దిగకుండా ఎలకపల్లికి వెళ్లాలని సూచించారు. ఎలకపల్లికి వెళ్లుతుండగా నిర్మానుష ప్రదేశంలో ఆటో ఆపి డ్రైవర్ కుమార్ బాబుపై నలుగురు కర్రలు, రాడ్డుతో దాడి చేసి ఆటోను తీసుకెళ్లిపోయారు. గాయపడిన కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన తాలుకా పోలీసులు నిందితులను బోయకొండ క్రాస్ వద్ద వుండగా అదుపులోకి తీసుకున్నారు. ఆటోను కూడా సీజ్ చేసినట్లు డిఎస్పీ, సిఐలు తెలిపారు.

# పోలీసుల అదుపులో కబ్జారాయుడు

**మదనపల్లె**

మదనపల్లె రూరల్ మండలం పొన్నూటిపాళ్యం పంచాయతీలోని సర్వే నెంబరు 420/10లో ఉన్న మార్పూరి వెంకటేష్ భూమిని కాజేయాలని దొంగ రిజిస్ట్రేషన్ చేసిన కేసులో ఓ ముద్దాయిని అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగిందని డిఎస్పీ కేశప్ప తెలిపారు. నేడు మదనపల్లె తాలూకా పోలీస్టేషన్ నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ సత్యనారాయణ ఉన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించి మొత్తం 14 మంది పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వారిలో కొందరు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ తీసుకోగా మగతా వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

# ఆసుపత్రుల్లో నర్సుల సేవలు అపారం

**తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ నర్సింగ్**

**విద్యుల్లత బాంధకవి**

**150 మంది నర్సులకు లేడి విత్ ల్యాంప్**

**అవార్డుల ప్రదానం**

**హైదరాబాద్:**

ఇంటర్నేషనల్ నర్సస్ డే ఉత్సవాలలో భాగంగా ఆరోగ్యశాఖలో వెన్నెముక అయినటువంటి నర్సింగ్ వృత్తిని నర్సింగ్ సేవలను గుర్తించి వివిధ ఆస్పత్రుల లోని నర్సింగ్ అధికారుల నుండి ఎంచుకోబడిన 150 మంది నర్సులకు లేడి విత్ ల్యాంప్ అవార్డు 2023 లను ప్రదానం చేసారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున, నారాయణగూడ లోని రెడ్డి ఉమెన్స్ కాలేజీలో రెడ్ క్రాస్ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యుల్లత బాంధకవి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ నర్సింగ్ తెలంగాణ, కాకమోని శశి శ్రీ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డ్ తెలంగాణ, డా.విజయ భాస్కర్ గౌడ్ స్టేట్ ఐఆర్సిఎస్ సిపిఆర్ కన్వీనర్, శ్రీరామ్దాస్ తేజ ఏసీబీ ఆఫ్ సెంట్రల్ జోన్ హైదరాబాద్, నేరెళ్ల మాల్యాద్రి విశ్రాంత సుప్రీంకోర్టు జడ్జ్, ఏ పద్మజ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ కోటి, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ విజయ కుమారి, అజ్మీర్ విజయ సత్యనారాయణ గ్రేడ్ వన్ నర్సింగ్ సూపరినీటెన్డెంట్ సరోజినీ దేవి కంటి ఆసుపత్రి, సుజాత రాథోడ్ గ్రేడ్ వన్ నర్సింగ్ సూపర్నెంట్



ఉస్మానియా జనరల్ హాస్పిటల్,శ్రీ మహేందర్ రెడ్డి, శ్రీ సాయి చౌదరి కార్యక్రమ నిర్వాహకులుగా డాక్టర్ శ్రీదేవి, జ్యోతి యాదవ్, కల్పన దత్త గౌడ్ నర్సింగ్ ఆఫీసర్, వినయ్ కిషోర్ ఎం సి మెంబర్, వీరమని ఎంసి మెంబర్, స్వర్ణ రెడ్డి, డాక్టర్ రవికుమార్ డాక్టర్ హుస్సేన్ ,మజీద్ భాయ్ , మహేందర్ రెడ్డి , వెంకట్ పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చిన్నారి టి.ప్రహర్షిత నాట్యనీ, ఆకట్టుకునీది హంసవేని చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన నృత్యానికి ఆకర్షితులై, ఉచిత వైద్య సేవలు అందిస్తామని డాక్టర్ విజయభాస్కర్ గౌడ్ హామీ ఇచ్చారు . అదేవిధంగా రెడ్ క్రాస్ కూడా వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ముఖ్యఅతిథి విద్యుల్లత మాట్లాడుతూ ఇంతమంది నర్సెస్ ని గుర్తించి అవార్డు బహుకరించినందుకుగాను రెడ్ క్రాస్ హైదరాబాదు బ్రాంచ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు .కోవిడ్ సమయంలో గాంధీ హాస్పిటల్ లోని వైద్య సిబ్బంది ని ఎన్నో రకాలుగా ఆదుకున్న గవర్నర్ ని, మన రాష్ట్ర సొసైటీని కొనియాడారు.

# విద్యుత్ చార్జీల పెంపుపై తెలుగు తమ్ముళ్ళ ఆగ్రహం

**నందికొట్కూరు**

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. అందులో భాగంగానే నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి మరియు నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి, ఆదేశాల మేరకు మంగళవారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నంద్యాల రోడ్డులోని నందికొట్కూర్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిత్త జయ సూర్య ,మండల తెదేపా నాయకులు పల్లె రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడుసార్లు విద్యుత్ పెంచి ప్రజల నడ్డి విరిచినాడని ఎద్దేవా చేశారు .విద్యుత్ సమస్యలపై నియోజకవర్గాలలో 133 కేవీ, 32 కేవీ , విద్యుత్ చార్జీలు అప్పు బాదుడే మొత్తం



57 ,188, కోట్లు మరియు టారిఫ్ ల కుదిరింపు స్లాబుల మార్పు ఫిక్సుడు చార్జీలు అదనపు డిపాజిట్లు రూపంలో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తోకల ఓబుల్ రెడ్డి, కోనేటమ్మ పల్లె , వడ్డేమాన్ సర్పంచులు పోతుల దామోదర్ రెడ్డి, బోయ రామచంద్రుడు , మాజీ కౌన్సిలర్ ముర్తుజావలి,నందికొట్కూరు మండల మరియు పట్టణ నాయకులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాలువల పూడికతీతపై సమీక్ష

**కాకినాడ**

కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల,అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు నగరంలోని ప్రధాన డ్రెయిన్లలో పూడిక తీయడంపై ఇంజినీరింగ్, హెల్త్ విభాగంతో సంయుక్త సమీక్షా సమావేశం నిర్వహించారు.పూడికతీత పనుల స్థితిగతులపై ఆరా తీసి మే 31లోపు డ్రైన్లలో పూడికలు పూర్తిగా తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరదలు సంభవించే ప్రాంతాల్లో స్ప్రింగ్ పోస్టులను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే కల్వర్టుల ముందు ప్రధాన జంక్షన్లలో గ్రేటింగ్‌లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

## ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**రామడుగు**

రామడుగు మండలంలోని చిప్పకుర్తి, దత్తోజిపేట, గోపాలరావుపేట, గుండి,దేశరాజ్ పల్లె, లక్ష్మీపూర్, కొక్కరకుంట, కొరటపల్లి, రామడుగు ,రుద్రారం,షానగర్, తిరుమలపూర్ ,ఓన్నారం, వెలిచాల, గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు 66,07,656 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే పేద వాళ్ళు అప్పు చేసి పెళ్లి చేసే వారిని టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డ లకు మేనమామగా మారి 1,116 రూపాయలు పేద ప్రజలకు చెక్కు రూపంలో నేరుగా ఇస్తున్నామన్నారు. గర్భిణీ స్త్రీల కోసం పుట్టిన పిల్లల కోసం కేసీఆర్ కిట్టు అందజేయడం జరుగుతుందని అన్నారు. కెసిఆర్ కు మానస పుత్రిక అయిన కళ్యాణ లక్ష్మి పథకం ఆడపిల్లలకు ఒక వరం లాంటిదని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ రాష్ట్రంలో అమలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఇంకెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కెసిఆర్ ప్రభుత్వం ముందుంటుందని ఎమ్మెల్యే రవి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీవో భాస్కరరావు వైస్ ఎంపీపీ పూరెల్ల గోపాల్ కలిగేటి లక్ష్మణ్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎడవల్లి నరేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట్ల వెంకటరెడ్డి గోపాల్ రావు గారు మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ సిబ్బంది వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు కోఆప్షన్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటు

**గూడూరు**

నేరాల నియంత్రణలో భాగంగా గూడూరు పట్టణంలోని ప్రధాన కుడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని దీని ద్వారా నేరాలు జరిగినప్పుడు ముద్దాయిలను త్వరితగతిన గుర్తించే అవకాశం ఉంటుందని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ ,రాజా వీధి ,కుమ్మర వీధి ,బజార్ వీధి ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పై డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి సీసీ కెమెరాలు ఏర్పాటు సంస్థ టెక్నీషియన్ పరిశీలించారు. డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో భాగంగా గూడూరు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో క్వాలిటీ తో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దొంగతనాలు ఇతర నేరాలు జరిగినప్పుడు ముద్దాయిలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచుతామని వెల్లడించారు . ఈ పరిశీల నా కార్యక్రమంలో రూరల్ సీఐ దశరధ రామారావు ఏఎస్ఐలు ,పాన్ బ్రోకర్స్ అండ్ జ్యువెలరీ అసోసియేషన్ నిర్వాహకులు స్వామి శెట్టి చెంచురామయ్య ,సేగు ప్రసాద్ ,పాల్గొన్నారు .

# కేంద్రం అభివృద్ధి చేస్తే..వైకాపా స్టిక్కర్లు వేస్తోంది

**ఒంగోలు**

మంగళవారం నాడు ప్రకాశం జిల్లా లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పర్యటించారు. పొదిలి లో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైయారు.

సోమువీర్రాజు మాట్లాడుతూ కేంద్రం మంజూరు చేసిన పదివేల కోట్ల రూపాయల తో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి వినియోగించాలని డిమాండ్ చేశారు. బిసీ కార్పోరేషన్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి డాంభికాలు పలుకుతోంది. బిసీ లకు న్యాయం చేసే ఏకైక పార్టీ బిజెపి మాత్రమే అన్నారు. త్వరలో కర్నూలు లో బిసీ సామాజిక చైతన్య సదస్సు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ను మన రాష్ట్రంలో బిసీ లతో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. కేంద్రం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేస్తే వైసీపీ స్టిక్కర్లు వేస్తోంది.

డ్రిప్ ఇరిగేషన్ దగ్గర నుండి వ్యవసాయ యాంత్రీకరణ వరకు వివిధ రకాల పధకాలకు కేంద్రం నిధులు మంజూరు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పరిస్థితి దివాళా తీసిన పరిశ్రమ లో కార్మికులు పరిస్థితి లా రాష్ట్ర ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులు పట్ల ముఖ్యమంత్రి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు అని ఆరోపించారు. ఒంగోలు జిల్లా లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు అవినీతి పై ఛార్జిషీట్ దాఖలు, రెడ్ గ్రావెల్ మాఫియా పై జిల్లా స్థాయి ఛార్జిషీట్ దాఖలు చేస్తాం అని తీవ్ర స్వరంతో వెల్లడించారు

# కాళేశ్వరం తెలంగాణకు గుదిబండ-వైఎస్ షర్మిల

**హైదరాబాద్**

సూటు, బూటు వేసుకొని బయటి దేశస్తుల చెవుల్లో పూలుపెట్టిన చిన్నదొర, తెలంగాణ ప్రజలను, రైతులను మాత్రం పిచ్చోళ్లను చేయలేవని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల అన్నారు. దేశాలు దాటి పచ్చి అబద్ధాలు వల్లించినా అవి నిజాలు అవ్వవు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు తలమానికం కాదు.. తెలంగాణ కు గుదిబండ. తెలంగాణ ప్రజలకు జీవధార కాదు.. నీ కుటుంబానికి కమీషన్ల ధార... తెలంగాణ ఖజానాకు కన్నీటి ధార అని అన్నారు.

కాళేశ్వరం అంటే తండ్రీకొడుకులు ఎప్పుడు కమిషన్లు కావాలన్నా వాడుకునే ఏటీఎం. ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ ఒక అద్భుతం కాదు "మెగా" వైఫల్యం. మీలాంటి పనిమంతులు పందిరి వేస్తే కుక్క తోక తగిలి కూలినట్లు గాలివానకే కూలిన "మెగా" కట్టడం. లక్ష కోట్లు ఖర్చు పెట్టి ఎన్ని ఎకరాలకు సాగునీరు ఇచ్చారో మీకే తెలియని అయోమయ పరిస్థితి. చిన్న దొర 90 లక్షలు అంటాడు. పెద్ద దొర 45 లక్షల ఎకరాలు అంటాడు. హరీశ్ రావు అసెంబ్లీ వేదికగా 2 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం అంటాడు సర్కారు వెబ్ సైట్ లో 10 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చాం అని చెప్తారు. కమీషన్ల కాళేశ్వరంపై ఎవరి మాట నిజం..? ఎవరి మాట అబద్ధం..? చిన్నదొర చెప్పినట్లు 97 లక్షల ఎకరాలకు కాళేశ్వరమే సాగునీరు అందిస్తే.. రాష్ట్రంలో మిగతా సాగునీటి ప్రాజెక్టులు బంద్ పెట్టినట్లా..? ఎస్సారెస్పీ, దేవాదుల, ఎల్లంపల్లి లాంటి ప్రాజెక్టులు చుక్క నీరు ఇవ్వనట్లా..? మసిపూసి మారేడు కాయ చేసినట్లు పాత ఆయకట్టును కొత్త ఆయకట్టుగా చూపే కనికట్టు. లక్ష కోట్ల కాళేశ్వరం లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చిందో లేదో కానీ . దొరలు మాత్రం పచ్చి బూటకపు మాటలు చెప్తున్నారు. దేశాలు దాటి గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. కమీషన్ల కాళేశ్వరంతో తెలంగాణ దేశానికి ధాన్యాగారం అయితే.. తొమ్మిదేండ్లలో 9 వేల రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్నట్లని ప్రశ్నించారు. రోజుకు ఇద్దరు, ముగ్గురు రైతులు ఎందుకు ఉరి వేసుకుంటున్నట్లు ? వరి వేస్తే ఉరి అని సన్నాసి మాటలు ఎందుకు చెప్పినట్లు ? చిన్న దొర సమాధానం చెప్పాలి. వైట్ ఎలిఫెంట్ లా మారిన కాళేశ్వరంపై వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# కాళేశ్వరానికి మరో అవార్డు

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మానస పుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు మరో అరుదైన ఖ్యాతిని గడించింది. ప్రపంచంలోనే అత్యంత పురాతన, ప్రతిష్ఠాత్మక అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజినీర్స్ (ఏఎస్‌సీఈ) సంస్థ నుంచి విశ్వ వేదికపై అత్యంత ప్రతిష్ఠాత్మక అవార్డును దక్కించుకుంది. అమెరికాలోని నెవాడా రాష్ట్రం హెండర్సన్ నగరంలో నిర్వహించిన 'వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ వాటర్ రిసోర్సెస్ కాంగ్రెస్-2023'లో.. కాళేశ్వరం ప్రాజెక్టును 'ఎండ్యూరింగ్ సింబల్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రోగ్రెస్ (ఇంజినీరింగ్ ప్రగతికి సుస్థిర ప్రతీక)'గా గుర్తించి అవార్డుతో ఏఎస్‌సీఈ సత్కరించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈ అవార్డును మంత్రి కేటీఆర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వ నీటి విజయాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ప్రాజెక్టులపై ప్రసంగించారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో కరువును తరిమేసిన విధానాన్ని, నదినే ఎత్తిపోసిన విధానాన్ని వివరించారు. కాళేశ్వరం ఒక కలికితురాయి అని పొగడ్తలతో ముంచెత్తారు. ముఖ్యంగా సీఎం కేసీఆర్ వ్యూహాత్మక ప్రణాళిక, వినూత్న ఆలోచనలు, నిశితమైన అమలుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. అలాగే వివిధ రంగాల్లో రాష్ట్రం సాధించిన మైలు రాళ్లను ప్రపంచమంతా గుర్తించవచ్చని మంత్రి అన్నారు.

# ఇవాళ విద్యా దీవెన నిధులు విడుదల

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. బుధవారం జగనన్న విద్యాదీవెన పథకం లబ్ధిదారుల ఖాతాల్లోకి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నగదు జమచేయనున్నారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్ తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పర్యటనలో భాగంగా బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమ చేయనున్నారు. సీఎం తూర్పు గోదావరి పర్యటనలో భాగంగా ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరనున్నారు. అక్కడ సత్యవతి నగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ పాల్గొననున్నారు.ఇదిలా ఉంటే ఉన్నత విద్య చదివుతున్న పేద పిల్లలను ఉచితంగా చదివించే ఉద్దేశంతో జగన్ సర్కారు ప్రతిష్టాత్మకంగా జగనన్న విద్యాదీవెన పథకాన్ని అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అర్హులైన విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తోంది. ఇంజనీరింగ్, మెడిసిన్, డిగ్రీ ఇతర కోర్సులు చదివేవారికి రూ.20 వేలు, ఐటీఐ విద్యార్థులకు 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు 15 వేలను వారి ఖాతాల్లో జమ చేస్తోంది. కళాశాలలకు కట్టాల్సిన ఫీజులను 3 నెలలకొకసారి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తోంది.

# బ్రో నుంచి మార్కండేయులుగా సాయి ధరమ్ తేజ్ ఫస్ట్ లుక్



మేనమామ-మేనల్లుడు ద్వయం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ మొదటిసారి కలిసి నటిస్తున్న చిత్రం 'బ్రో'. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై జీ స్టూడియోస్ తో కలిసి టి.జి. విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి పి. సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. అభిమానులతో పాటు ప్రేక్షకుల్లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన పవన్ కళ్యాణ్ ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ ఆ అంచనాలను రెట్టింపు చేశాయి. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి సాయి ధరమ్ తేజ్ పాత్రకి సంబంధించిన ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ ని విడుదల చేసింది చిత్ర బృందం.

'బ్రో' చిత్రంలో మార్క్ అలియాస్ మార్కండేయులు అనే పాత్రలో కనువిందు చేయనున్నారు సాయి ధరమ్ తేజ్. ఈరోజు(మే 23) సాయంత్రం 4:14 గంటలకు మార్క్ పాత్ర ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ ను విడుదల చేశారు. తెల్ల దుస్తులు ధరించి ఫస్ట్ లుక్ లో ఎంతో అందంగా కనిపిస్తున్నారు సాయి తేజ్. మోషన్ పోస్టర్ లో గడియారాన్ని చూపిస్తూ మార్కండేయులుగా సాయి తేజ్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటోంది. బ్యాక్ గ్రౌండ్ లో "బ్రోదిన జన్మలేషం.. బ్రోవగ ధర్మశేషం.. బ్రోచిన కర్మహాసం.. బ్రోదర చిద్విలాసం" అనే శ్లోకం వినిపిస్తుండగా శాంతికి చిహ్నంలా తెల్ల దుస్తుల్లో సాయి తేజ పాత్రను పరిచయం చేయడం మెప్పిస్తోంది.

మే 18న 'బ్రో' టైటిల్ ని ప్రకటిస్తూ పవన్ కళ్యాణ్ ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ ను విడుదల చేయగా అద్భుతమైన స్పందన లభించింది. "కాలః త్రిగుణ సంశ్లేశం.. కాలః గమన సంకాశం.. కాలః వర్జయేత్ చారణం.. కాలః జన్మనాజాయతే జయం స్వయం శ్రియం ద్వయం.. బ్రో బ్రోదిన జన్మలేషం.. బ్రో బ్రోవగ ధర్మశేషం.. బ్రో బ్రోచిన కర్మహాసం.. బ్రో బ్రోదర చిద్విలాసం" అనే శ్లోకంతో పవన్ కళ్యాణ్ పాత్రను పరిచయం చేసిన తీరు కట్టిపడేసింది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ మోషన్ పోస్టర్ అత్యధిక వీక్షణలతో సోషల్ మీడియాలో సంచలన రికార్డులు సృష్టించింది.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు సినీ పరిశ్రమలో బ్లాక్ బస్టర్ నిర్మాణ సంస్థగా దూసుకుపోతోంది. 'కార్తికేయ-2', 'ధమాకా' వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న ఈ సంస్థ.. ప్రస్తుతం పలు చిత్రాలను నిర్మిస్తోంది. అందులో 'బ్రో' వంటి భారీ చిత్రాలు కూడా ఉన్నాయి. పవన్ కళ్యాణ్ తో మొదటిసారి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ చేతులు కలపడం, పైగా ఇందులో పవన్ కళ్యాణ్-సాయి ధరమ్ తేజ్ కలిసి నటిస్తుండటంతో ప్రకటనతోనే సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటాయి. ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్మాణ సంస్థ ఎక్కడా వెనకాడకుండా భారీస్థాయిలో నిర్మిస్తోంది. ఈ సినిమా చాలాకాలం పాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోవడమే కాకుండా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ స్థాయిని మరింత పెంచే చిత్రమవుతుందని నిర్మాతలు నమ్మకంగా ఉన్నారు.

# మే 27 నుండిజస్ట్ థ్రిల్ అండ్ చిల్ అంటున్న టాప్‌స్టార్స్...



రకుల్‌ప్రీత్ సింగ్, విశ్వక్‌సేన్, నివేధా పేతురాజ్, మేఘా ఆకాశ్, రెబ్బాజాన్, మంజిమా మోహన్ లాంటి స్టార్ నటులు అందరూ కలిసి నటించిన హారర్ అండ్ థ్రిల్లర్ ఓటిటి సినిమా "భూ". జియో సినిమా ఓటీటీ ప్లాట్‌ఫాంలో మే 27న స్ట్రీమింగ్ జరుగనున్న 'భూ' చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో ప్రముఖ దర్శకుడు విజయ్ తెరకెక్కించారు. శర్వంత్‌రామ్ క్రియేషన్స్ అండ్ షిరిడిసాయి మూవీస్ పతాకాలపై సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి జవ్వాజి రామాంజనేయులు, యం.రాజశేఖర్ రెడ్డి నిర్మాతలు. నిర్మాతలు మాట్లాడుతూ?" 'భూ" సినిమా ఆద్యంతం సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా ఉంటుంది. దర్శకుడు విజయ్ సినిమాని చాలా బాగా తీశారు" అన్నారు.

# జీరో బడ్జెట్ మూవీ 'గండ'



సినిమా అంటేనే కోట్ల బడ్జెట్ తో కూడుకున్న వ్యవహారం. అలాంటిది జీరో బడ్జెట్ తో సినిమా సాధ్యమా? అంటే సాధ్యమే అంటూ వారణాశి సూర్య ఓ వినూత్న ప్రయోగానికి తెరతీస్తూ ఈజీ మూవీస్ బేనర్ పై 'గండ' అనే చిత్రాన్ని తెరకెక్కించారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ ప్రారంభించిన పవన్ కళ్యాన్ స్ఫూర్తితో జీరో బడ్జెట్ మూవీని తెరకెక్కించా అంటున్నారు దర్శకుడు వారణాశి సూర్య. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఈ రోజు ప్రసాద్ లాబ్స్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత శివశక్తి దత్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రముఖ రచయిత శివశక్తి దత్త మాట్లాడుతూ..." వారణాశి సూర్య చేస్తోన్నజీరో బడ్జెట్ చిత్రం గురించి విని మొదట ఆశ్చర్యపోయాను...ఆ తర్వాత ఆనందించాను. ఈ సినిమా సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను. డబ్బు లేకున్నా చేయాలన్న ఉత్సాహం, తపన ఉంటే చాలని ఈజీ సినిమా వారు ఈ సినిమాతో నిరూపిస్తున్నారు. ఈ ప్రయోగం ఎంతో మంది ఔత్సాహికులకు ఆదర్శంగా నిలవాలనీ, ఈ సినిమా ట్రెండ్ సెట్టర్ గా మారాలని కోరుకుంటున్నా. గండ అంటే మగవాడు అని అర్థం. ఈ సినిమా గండరగండడుగా పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారణాశి సూర్యకు నా అభినందనలు" అన్నారు.

దర్శకుడు వారణాశి సూర్య మాట్లాడుతూ..."నేను కూడా మీడియా వ్యక్తినే. సినిమా మీద ప్యాషన్ తో ఈ రంగంలోకి వచ్చాను. తెలుగు సినిమా చరిత్రలో మొదటి జీరో బడ్జెట్ మూవీ గండ. మా టీమ్ అంతా కొత్తవారే. కంటెంట్ నమ్ముకుని సినిమా తీశాం. నాకు తెలిసింది సినిమా ఒక్కటే. అన్నీ వదిలేసి ఈ సినిమా చేశాను. ఈ జీరో బడ్జెట్ సినిమాకు కర్త,కర్మ, క్రియ అన్నీ నేనే. మొదటి నుంచి సపోర్ట్ చేస్తూ వస్తోన్న మా టీమ్ మెంబర్స్ కీ ధన్యవాదాలు. ఇక నుంచి మా సంస్థ నుండి వరుస జీరో బడ్జెట్ చిత్రాలు వస్తాయి. మా జీరో బడ్జెట్ సినిమాకి అన్ని విధాలుగా సహకరిస్తోన్న ప్రముఖ రచయిత శివశక్తి దత్త గారు ఇక్కడికి వచ్చి మా టీమ్‌ని, మా ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు. పవన్ కళ్యాణ్ గారు జీరో బడ్జెట్ పాలిటిక్స్ తో యుద్ధం కొనసాగిస్తున్నప్పుడు...సినిమా ఇండస్ట్రీలో జీరో బడ్జెట్ మూవీస్ఎందుకు చేయకూడదన్న ఆలోచనతో ఈ సినిమా ప్రారంభించాం. ఆర్జీవీ గారు జీరో బడ్జెట్ మూవీస్ చేయొచ్చని పన్నేండేళ్ల క్రితమే చెప్పారు. అది కూడా ఈ సినిమాకు ఓ ఇనిస్పిరేషనే. ఈ సినిమా పై మా టీమ్ అంతా ఐదేళ్లు వర్క్ చేసాము. ఒక కొత్త ప్రయత్నం ఎప్పుడూ మొదట ఎన్నో విమర్శలకు. అవమానాలకు గురవుతుంది..అలాంటి ఎన్నో అవమానాలు, విమర్శలు తట్టుకుంటూ ఈ సినిమా పూర్తి చేశాను. ప్రస్తుతం టీజర్ రిలీజ్ చేస్తున్నాం. త్వరలో ట్రైలర్ రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. ఈజీ సినిమా సంస్థ కొన్ని వేల మంది ఆర్టిస్టులకు, టెక్నీషియన్స్ కు అవకాశాలు క్రియేట్ చేస్తూ ముందుకు వెళ్తుంది. ఇకపై ఇండస్ట్రీలో జీరో బడ్జెట్ సినిమాలు చూస్తారు. కంటెంట్ ని నమ్ముకుని ఈ సినిమా చేశాను. మేము చేస్తున్న ఈ ప్రయోగానికి మీడియా సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నా" అన్నారు.

# వివ రెడ్డి హీరోగా ఓ తండ్రి తీర్పు



500 సినిమా లకు పైగా లోగోస్ 100 సినిమా లకు పైగా పబ్లిసిటీ డిజైనర్ గా సుపరిచితమైన ప్రముఖ పబ్లిసిటీ డిజైనర్ వివ రెడ్డి ( విష్ణువర్ధన్ రెడ్డి మావూరపు ) హీరోగా ఏవీకే ఫిలిమ్స్ బ్యానర్ పై లయన్ ఆరిగపూడి విజయ్ కుమార్ సమర్పణలో లయన్ శ్రీరామ్ దత్తి నిర్మాతగా ప్రతాప్ భీమవరపు దర్శకత్వంలో ఓ తండ్రి తీర్పు సినిమా ఎడిటింగ్ పూర్తయింది.

రాజేంద్ర రాజు కాంచనపల్లి రచన దర్శకత్వ పర్యవేక్షణలో తల్లిదండ్రుల ఆస్తులపై ఉన్న ప్రేమ తల్లిదండ్రులపై లేకపోవటం ఎంత మానసికక్షోభకు గురిచేస్తుందో ఇతివృత్తంగా పూర్తయిన ఓ తండ్రి తీర్పు పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగవంతంగా పూర్తి చేసుకుంటుంది.

ఈ చిత్రంలో కొడుకుగా వివ రెడ్డి చేస్తున్న ప్రధానమైన పాత్ర చాలామంది కొడుకులకు కనువిప్పు కలిగించేదిగా ఉంటుందని, ఒక మంచి కుటుంబ కథా చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు గర్వంగా ఉందని నిర్మాత శ్రీరామ్ దత్తి అన్నారు.

వివ రెడ్డిరాజేంద్ర,,ప్రతాప్, శ్రీరామ్, కునాల్,కుషాల్, చిత్రం భాష, అనురాధ,రారాజు, సురభి శ్రావణి, పునర్వి, శివాజీ, రమ్యకృష్ణ, మంజుల, స్వాతి, జ్యోతి, కేవీఎల్ నరసింహారావు,

లక్ష్మీనారాయణ, కె.వి.ఎన్. రాజు,పేరిణి శ్రీకాంత్ ,గుండు బ్రదర్స్, జబర్దస్త్ నాగరాజు, లక్ష్మీ కిరణం, వాసు,సాధనాల వెంకటస్వామి నాయుడు,మిమిక్రీ రాజు,రాము,అయ్యప్ప,ప్రమీల,అమృత వర్షిణి, సాయి చరణ్, సాయి తేజ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత : శ్రీరామ్ దత్తి

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950